VISALAANDHRA Phone 6376

ఉదయం

# విశాలాంధ్ర

Regd No. H. 203

సంపుటి 16, సంచిక 227 ] విజయవాడ 9—11—1966 బుధవారం [ 6 పేజీలు 10 పై.

702436

విశాలాంధ్ర

చందా వివరాలు

| | ఏజెంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| సంవత్సరం | రు. 38 00 | రు. 45 00 |
| ఆరు మాసాలు | 19 00 | 22 50 |
| మూడు మాసాలు | 9 75 | 11 25 |
| ఒక మాసం | 3 25 | 3 75 |

## శ్రీ నారాయణరెడ్డి, శ్రీమతి విమలాదేవి గారల రాజీనామాలు

విజయవాడ, నవంబరు 8

పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ రావి నారాయణరెడ్డి, శ్రీమతి వీరమాచనేని విమలాదేవిగారలు ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యదర్శి వర్గం ఆదేశం మేరకు నేడు తమ పార్లమెంటు సభ్యత్వాలకు రాజీనామాలను పంపారు.

# ఆంధ్రప్రజలను దగా చేసిన రాష్ట్రమంత్రివర్గం రాజీనామా చేయాలి

## హైద్రాబాద్‌లో జరిగిన అఖిలపక్ష సమావేశం డిమాండ్ : పోరాటం సాగించడానికి నిర్ణయం

### మృతవీరులకు, క్షతగాత్రులకు జోహార్లు

హైద్రాబాద్, నవంబరు 7

ఉత్తరాంధ్రకు ఉక్కుఫ్యాక్టరీని నిరాకరించి కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రజలకు ఘోరమైన అన్యాయం చేసింది. ఈ అన్యాయానికి, రాష్ట్రంలో నేడేర్పడిన పరిస్థితికి రాష్ట్రప్రజల్ని మభ్యపెట్టి తప్పుదారి పట్టించిన రాష్ట్రముఖ్యమంత్రి కూడా బాధ్యుడు. అందుకని ఆయనా, ఆయన మంత్రివర్గమూ తక్షణం రాజీనామాయివ్వాలి అని నేడిక్కడ సమావేశమైన అఖిలపక్ష సమావేశం డిమాండ్ చేసింది.

ఈ సమావేశంలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తరపున శ్రీయుతులు పై. వి. కృష్ణారావు హాజరయ్యారు. కమ్యూనిస్టు కమిటీ తరపున శ్రీ యస్. వి. భాస్కరరావు, యస్. యస్. పి. తరపున శ్రీ టి. కె. ఆర్. శర్మ, శ్రీ కె. గోపాలరావు (కమ్యూనిస్టు యూనిటీ కేంద్రం), శ్రీ సలాహుద్దీన్ ఒవైసీ (మజ్లిస్), శ్రీమతి జె. ఈశ్వరీబాయి (రిపబ్లికన్‌పార్టీ), శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి (ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్), శ్రీ యస్. నరసింహారెడ్డి (హిందీ మజ్దూర్ పంచాయత్), శ్రీ యస్. సుధాకరరెడ్డి (ప్రదేశ్ విద్యార్థి సమాఖ్య), శ్రీ బావిలాల గోపాలకృష్ణయ్య (శాసనసభ్యులు) పాల్గొన్నారు.

ఆంగ్లోఆంధ్రిక నిపుణులబృందం చేసిన బట్టితమైన సిఫారసులను సైతం భారతు చేయకుండా, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి ఎగనాం పెట్టిన కేంద్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా నిరశిస్తూ, లోగడ యిచ్చిన హామీలను, మంత్రివర్గ ఉపసంఘం చేసినట్లు చెప్పబడుతున్న సిఫారసులను సైతం విస్మరించిన కేంద్ర మంత్రివర్గం వ్యవహరించి, ఆంధ్ర ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేసిందని యీ సమావేశం అభిప్రాయ పడింది.

రాష్ట్రంలో యీనాడేర్పడినపరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వం కూడా బాధ్యురాలేనని యీ సమావేశం అభిప్రాయం వ్యక్తం చేసింది, ఆంధ్రమంత్రి వర్గమూ కేంద్రంలో వి ఆంధ్రమంత్రులూ తక్షణం రాజీనామా యివ్వాలని డిమాండు చేసింది.

#### ప్రభుత్వదౌర్జన్యాలకు నిరసన

న్యాయమైన ఆంధ్ర ప్రజాందోళనపై ప్రభుత్వం జరిపించిన కాల్పులనూ, పోలీసు అత్యాచారాలనూ నిరసిస్తూ, మృతవీరులకూ, క్షతగాత్రులకూ జోహార్లర్పిస్తూ యీ సమావేశం దుఃఖ తీర్మానం చేసింది.

30 మందిని ఈ ఉద్యమంలో ప్రభుత్వం పొట్టన బెట్టుకుందనీ, వేలాది మందిని గాయపరచిందనీ, వందల సంఖ్యలో పౌరుల్ని అరెస్టు చేసిందనీ, పసీపిల్లలూ, మందిరాలవంటి ప్రార్థనాస్థలాలు సైతం పోలీసు అత్యాచారాలకు గురైనవని యీ తీర్మానం నిరసించింది.

#### ఉద్యమాన్ని కొనసాగించండి

ఉక్కుఫ్యాక్టరీ సాధించబడేవరకు ఆంధ్ర ప్రజలు తమ ఆందోళనను విరమించరుదనీ, నిజామాబాదులో ఈ వారం జరగనున్న అఖిలపక్ష కార్యావరణ సంఘం ఈ సందర్భంగా యిచ్చే కార్యక్రమాన్ని అమలు జరపాలనీ ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

### 8 రోజులుగా శ్రీ పత్తి శేషయ్య నిరాహార వ్రతం

హైద్రాబాద్, నవంబరు 8

ఎనిమిది రోజుల క్రితం రాష్ట్ర సచివాలయం ముందు ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు నిరాహారదీక్ష ప్రారంభించిన శ్రీ పత్తి శేషయ్య యీరోజు కూడా నిరాహారదీక్ష కొనసాగించారు.

యీరోజు శ్రీ శేషయ్య రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డికి, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డికి లేఖలువ్రాస్తూ, పదిరోజుల లోపల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీపై ప్రభుత్వం ప్రకటన చేయాలనీ, లేకపోతే ఆంధ్రమంత్రి వర్గమూ, శాసనసభ్యులు కేంద్రంలోని ఆంధ్ర మంత్రులూ, తమ పదవులకురాజీనామా చేయాలని కోరారు.

రాష్ట్రంలో జరిగిన కాల్పులు, అరెస్టులాటి ఘోరాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర శ్రీ శేషయ్య తన లేఖలో ఖండించారు.

#### 15 గురు విద్యార్థుల నిరాహారదీక్ష

హైద్రాబాద్, నవంబరు 8

విశాఖలో అయిదవ ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని ఆరు రోజులుగా సచివాలయం ముందుసాగుతున్న విద్యార్థుల నిరాహారదీక్ష యీ రోజుకూడా సాగింది.

యీ రోజు నిరాహార దీక్షలో పాల్గొన్న 15 గురు విద్యార్థుల పేర్లు యివి:

శ్రీయుతులు శ్రీ కె. కృష్ణారావు, పై. నాగేశ్వరలింగం, యమ్. రామచంద్రన్, ఎ. ఎ. రమపతి, బి. నారాయణగౌడ్, పై. సుబ్రహ్మణ్యం, కె. ప్రతాపరెడ్డి, యస్. సత్యనారాయణ, ఎ. నారాయణ, జి. శేషయ్య, డి. రామచంద్రారెడ్డి, కె. సత్యనారాయణరెడ్డి, బి. వీరాస్వామి, ఆర్. కాశీనాథరావు.

పోలీసులు రెండు సార్లు ప్రదర్శనల్ని చెదరగొట్టడానికి యత్నించి విఫలులయ్యారు. ఆంధ్ర మంత్రివర్గం రాజీనామా చేయాలని ప్రదర్శనలు సినాదాలు చేశారు.

ఆంధ్రప్రజల్ని మోసగించిన బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేయాలని శ్రీ వి. బ్రహ్మానందం అనే విద్యార్థి 48 గంటల నిరాహారదీక్షను ప్రారంభించారు.

కేంద్రం వైఖరికి అసమ్మతిగా రాజీనామాలు చేస్తున్న శాసనసభ్యుల్ని విద్యార్థులు అభినందించారు. మిగతా శాసనసభ్యులు, ఆంధ్ర పార్లమెంటు సభ్యులు కూడా రాజీనామా యివ్వాలని కోరారు.

#### రాష్ట్ర కార్మిక మంత్రి వైఖరికి నిరసన

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ సాధనకు అసువులు దాసిన వీరుల స్మృతికి యావత్తు ఆంధ్రజాతి వి చారిస్తున్న సమయంలో, మోటార్ యజమానులు ఏర్పాటుచేసిన సన్మాన సభకు హాజరు కావటానికి అంగీకరించిన కార్మిక మంత్రి శ్రీ కె. గురుమూర్తి వైఖరిని విద్యార్థులు, విద్యార్థి కార్యావరణకమిటీ తీవ్రంగా ఖండించింది. మంత్రికి సన్మానం చేస్తున్న మోటార్ అసోసియేషన్ వైఖరిని నిరసించింది.

ఆదివారం నుండి స్వచ్ఛందంగా దీపావళి వేడుకలు జరపవలసిన కార్యావరణకమిటీ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలోని మిగిన ప్రాంతాల విద్యార్థులు నాగిస్తున్న ఆందోళనకు కార్యావరణ కమిటీ సంఘీభావాన్ని వ్యక్తం చేసింది.

### రాష్ట్ర మంతటా కొనసాగుతున్న ఉక్కు ఆందోళన

హైద్రాబాద్, నవంబరు 8

ఒకటిరెండు కేంద్రాలు మినహా రాష్ట్ర మంతటా ఉక్కు ఫ్యాక్టరీ కోశం ఆందోళన శాంతియుతంగా కొనసాగుతున్నట్లు హైద్రాబాద్ పోలీస్ కేంద్ర కార్యాలయానికి వార్తలందాయి

యీరోజు సల్లాంపలో విద్యార్థి ప్రదర్శనలపై పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపారు

జహీరాబాద్‌లో విద్యార్థులు సినిమాహాలుపై రాళ్ళు రువ్వారని పోలీసులు జోక్యం చేసుకున్నారు.

వరంగల్‌లో అఖిలపక్ష కార్యాచరణ కమిటీ ఆధ్వర్యాన సభ జరిగింది.

తిరుపతిలో విద్యార్థులు వరాల వారీగా నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు.

### ఢిల్లీఘటనలపై సమగ్ర దర్యాప్తు అవసరం

#### కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 8

నిన్న ఢిల్లీలో గోవధ వ్యతిరేక ప్రదర్శకులు సాగించిన విధ్వంసకాండ, ప్రభుత్వ ప్రవర్తనపై సమగ్ర దర్యాప్తు అవసరమని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం నేడు విడుదలచేసిన పత్రికా ప్రకటనలో డిమాండు చేసింది. పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపితే చాలదని పేర్కొన్నది.

అధికార పార్టీకి చెందినవారు కొందరు, మంత్రులతో సహా గోవధ వ్యతిరేక ఉద్యమాన్ని ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ప్రోత్సాహించుతున్నారని కార్యదర్శి వర్గం వెల్లడించింది.

నిన్న జరిగిన ఘటనల వెనుకగల ప్రచ్ఛన్న శక్తులెవరో బయటపడటానికి సమగ్రదర్యాప్తు అవసరమని స్పష్టం చేసింది.

మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా, కొన్ని శక్తులు గోవధ వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించిన సంగతి ప్రభుత్వానికి తెలుసు. నిన్నటి ప్రదర్శనలో పాల్గొన్న సాధువులు చాలా దూరం నుంచి ప్రమాదకరమయిన ఆయుధాలతో వచ్చిన సంగతి ప్రభుత్వానికి తెలుసు. అయినా పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకొని దుర్ఘటనలు నివారించడానికి కేంద్రప్రభుత్వం, ఢిల్లీ అధికారులు యత్నించలేదు" అని కార్యదర్శివర్గం పేర్కొన్నది.

### హోం మంత్రి శ్రీ చావన్ ?

న్యూఢిల్లీ, నవంబరు 8

కేంద్ర మంత్రి శ్రీ నందా రాజీనామాను అంగీకరించడానికి ప్రధాని సుముఖంగా వున్నట్లు చెప్పబడుతున్నది. శ్రీ నందా స్థానంలో హోం మంత్రిగా ప్రస్తుత రక్షణ మంత్రి శ్రీ చావన్ నియమింప బడవచ్చునని లాబీవర్గాలవారు చెప్పారు. ఇది గనక నిజమయితే పక్షంలో రక్షణమంత్రిత్వశాఖ ఎవరికి అప్పగింపబడుతుందో తెలియరాలేదు.

#### ప్రధాని పిలుపుపై చావన్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, నవంబరు 8

రక్షణ మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు బొంబాయి నుండి హుటాహుటిని ఢిల్లీ వచ్చారు.

కేంద్ర మంత్రి వర్గంలో శ్రీ నందా రాజీనామా యిచ్చినట్లు చెప్పబడుతున్న సందర్భంగా ప్రధాని ఆదేశంపై శ్రీ చావన్ ఢిల్లీ వచ్చినట్లు తెలుస్తున్నది.

అక్టోబరు 15 వ తేదీన "అపెండిసైటిస్ శస్త్రచికిత్స జరిగినవారి శ్రీ చావన్ బొంబాయిలో అన్నారు.

శ్రీ చావన్‌కు నేడిక్కడ విమానాశ్రయంలో రక్షణ ఉత్పత్తుల శాఖమంత్రి శ్రీ ఎ. యం. థామస్, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావు, ఎయిర్ మార్షల్ అర్జునసింగ్ సర్వసైన్యాధిపతి జనరల్ కుమారమంగళం వైస్ అడ్మిరల్ చటర్జీ, శ్రీ అన్నాసాహెబ్ షిండేలు స్వాగతమిచ్చారు.

### లోక్‌సభలో గందరగోళం

#### జనసంఘ సభ్యుని బహిష్కరణ

న్యూఢిల్లీ, నవంబరు 8

ఢిల్లీలో నిన్న జరిగిన గోవధ నిషేధ ప్రదర్శకులపై, కాల్పుల గురించి నేడు పార్లమెంటులో జనసంఘ సభ్యులు ప్రతిపాదించిన తీర్మానాలను సభ మూజువాణీ ఓటుతో నిరాకరించడంలో 45 నిమిషాలపాటు గందరగోళం జరుగుతూ వచ్చింది.

ఈ సందర్భంగా ఒక జనసంఘ సభ్యుడిని స్పీకరు సభనుండి బహిష్కరించారు. ఇతరులు అనేకమంది ఉపన్యాస భాగాలను సైతం సభ రికార్డులనుండి తొలగించారు.

నిన్న జరిగిన పోలీసు కాల్పులను గురించి ఏదో ఒక విధంగా సభలో చర్చకు పెట్టాలని ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నించారు. ప్రజా ప్రాణాలను, ఆస్తులను రక్షించవలసిన ప్రభుత్వం ఏపలమైందనీ, ఈ విషయాన్ని సభలో చర్చించాలనీ ప్రదేశ్ పెద్దన్న దాదాపు డజను తీర్మానాలను సభ మూజువాణీ ఓటుతో నిరాకరించింది.

దీనికి స్పీకరు సమాధానమిస్తూ నిన్నటి ఘటనకు సంబంధించిన వివాదాలన్నింటిని సేకరించి సభలో ప్రకటించ వలసినదిగా హోం మంత్రిని తాను ఆదేశించా నన్నారు.

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే శ్రీ హనుమంతయ్య తన వాయిదా తీర్మానాన్ని సభ ముందుంచారు. అయితే దీనిని అనుమతించడానికి అవసరమైన ఓట్లు దానికి రాలేదు, అదే విధంగా శ్రీయుతులు ప్రకాశ్‌వీరాత్మ, మధులిమాయే, యస్ ఎం. బెనర్జీ, రంగా, రామనోహర్ లోహియా మున్నగువారు ప్రదేశ్ పెట్టిన వాయిదా తీర్మానాలు సైతం నిరాకరించబడినాయి.

### విశాఖ ఉక్కుఫ్యాక్టరీకి కేంద్రంలో ఎవరూ వ్యతిరేకం కాదట !

#### మంత్రివర్గ ఉపసంఘం అసలు నివేదికనే యివ్వలేదని శ్రీ బి. గోపాలరెడ్డి ప్రకటన

హైద్రాబాద్, నవంబరు 8

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రధాని ఇందిరాగాంధీగాని, కామరాజ్‌గాని, శ్రీ టి యస్. సింగ్‌గాని, లేక మరొకరుగాని వ్యతిరేకం కాదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడిక్కడ సెలవిచ్చారు. అసలు మంత్రివర్గ ఉపసంఘం యే నివేదికా యివ్వలేదన్నారు.

కేంద్ర ఇరిగేషన్ విద్యుత్ శాఖ స్టేట్ మంత్రి డాక్టర్ కె. యల్. రావుతోకలసి శ్రీ గోపాలరెడ్డి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో పాల్గొనడానికి యీరోజు మధ్యాహ్నం యిక్కడకి వచ్చారు. కేంద్ర సహకార శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఎస్. గురుమూర్తి కూడా ఈ సమావేశానికి వచ్చారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయమై ప్రధాని, ఉక్కుశాఖ మంత్రులు లోక్‌సభలో చేసిన ప్రకటనలవల్ల ఉత్పన్నమయిన పరిస్థితిని గురించి చర్చించడానికి రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గం సమావేశమౌతున్నది. ఆంధ్రకాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల తరపున శ్రీయుతులు గోపాలరెడ్డి డాక్టర్ కె. యల్. రావు బి. ఎస్. మూర్తులు కార్యవర్గ సమావేశానికి హాజరు కావాలని ఢిల్లీలోని ఆంధ్ర పార్లమెంటు సభ్యులునిన్న సమావేశమయి నిశ్చయించారు.

ఆంధ్రకున్న న్యాయమైన హక్కును ఎవరూ నిరాకరించటంలేదని పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

విశాఖలోనే అయిదవ ఉక్కుఫ్యాక్టరీని నిర్మించాలని మంత్రివర్గ ఉపసంఘం సిఫారసుచేసిందని, రెండవ రోజు మంత్రివర్గం ఈ సిఫారసును సూత్రప్రాయంగా ఆమోదించినదనీ వచ్చిన పత్రికా వార్తలు యదార్థమైన వార్తలుకావని ఆయనఅన్నారు.

మంత్రివర్గ ఉపసంఘం ఇంతవరకు తన నివేదికనే అందచేయలేదనీ, గత మంత్రివర్గ సమావేశంలో అసలు విశాఖ ఉక్కుఫ్యాక్టరీ గురించి చర్చించనేలేదని గోపాలరెడ్డి అన్నారు.

### సేలం ఉక్కుఫ్యాక్టరీకై మద్రాసు విద్యార్థుల డిమాండ్

మద్రాసు, నవంబరు 8

సేలం ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే నెలకొల్పాలని, కోరుతూ ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి, రాష్ట్రముఖ్యమంత్రి భక్తవత్సలానికి మెమొరాండం యివ్వాలని మద్రాస్ కళాశాల విద్యార్థి సమితి నిర్ణయించింది.

ఈ కోర్కె సాధనకు సమ్మెలు, వగైరా ఆందోళనలు జరపవలసి యీ సమావేశం నిర్ణయించింది.

ఈరోజు అర్ట్స్ కళాశాల విద్యార్థులు కొందరు యీ రోజు ఉపవాసం సమ్మె చేశారు. కాని మధ్యాహ్నం నుండి క్లాసులకు హాజరయ్యారు.

### శాంతిప్రయోజనాలకు అణుశక్తి వినియోగం

#### భారత జర్మన్ దేశాలమధ్య ఒప్పందం

బొంబాయి, నవంబరు 7

అణుశక్తిని శాంతిప్రయోజనాలకు వినియోగించే విషయమై భారత జెకోస్లవేకియా దేశాలమధ్య ఢిల్లీలో ఈ నెల 9 వ తేదీన ఒక ఒప్పందంపై సంతకాలు చేస్తారు.

వ్యవసాయ కార్మిక మహాసభ

వాయిదా

విజయవాడ, నవంబరు 5

రాష్ట్రంలో ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై ఆందోళన ఫలితంగా రైళ్ళు బస్సుల రాక పోకలకు అవరోధం ఏర్పడడం మూలంగా ఈ నెల 9, 10 తేదీలలో నూతక్కిలో జరుగబోవు 8 వ వ్యవసాయ కార్మిక మహాసభను వాయిదా వేస్తున్నట్లు సన్నాహక సంఘం తెలియపరుస్తున్నది.

## హోంమంత్రి పదవికి శ్రీ సందా రాజీనామా

### లోక్‌సభకు గైరుహాజరు

న్యూఢిల్లీ, నవంబరు 8

కేంద్ర హోంమంత్రి నందా తన పదవికి రాజీనామా యిచ్చినట్లు నేడిక్కడ లాబీవర్గాలవారు తెలియజేశారు శ్రీ నందా నేడు లోక్‌సభకు హాజరుకాలేదు

శ్రీ నందా గతరాత్రి ప్రధానితో సమావేశం జరిపి రాజీనామా యిచ్చటానికి తన సంసిద్ధతను తెలిపారని లాబీ వర్గాలవారు చెప్పారు.

నిన్న పార్లమెంటు ఎదుట జనసంఘ హిందూ మహాసభ మున్నగు సంస్థల యాజమాన్యాన జరిగిన గోవధ నిషేధ ప్రదర్శన సందర్భంలో జరిగిన అనాదర్శ చర్యలు, పోలీసు కాల్పుల గురించి ప్రతిపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాలు నేడు సభ ముందుకు వచ్చాయి, కాని వీటికి సమాధానం చెప్పవలసిన హోంమంత్రి శ్రీ నందా నేడు లోక్‌సభకు హాజరు కాలేదు.

ఈ వ్యవహారంలో తాను రాజీనామా చేయవలసరంలేదని భావిస్తున్నప్పటికీ ప్రధానినీ, కాంగ్రెసు పార్టీనీ తాను రాజీనామా యివ్వాలని భావించిన పక్షంలో తాను పదవినుండి వైదొలగడానికి సిద్ధంగా వున్నానని శ్రీ నందా ప్రధానికి చెప్పినట్లు తెలుస్తున్నది.

#### తొలి వార్తలు

న్యూఢిల్లీ నవంబరు 7

కేంద్ర హోంమంత్రి శ్రీ నందాకు మంత్రి వర్గంనుండి ఉద్వాసన తప్పదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

నేడిక్కడ జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశం ముగిసిన తరువాతనే శ్రీ నందా ప్రధాన మంత్రి కలుసుకొని గుర్తుచేస్తారు.

కార్యవర్గ సమావేశంలో నేడు ఢిల్లీలో జరిగిన కాల్పులను గురించి ప్రధానంగా సమీక్షించారు.

ఈ సమావేశంలో బెంగాల్ కాంగ్రెస్ బాస్ అతుల్యఘోష్ మాట్లాడుతూ, కేంద్ర రాజధానిలో పరిస్థితిని అదుపులో తేవడంలో శ్రీ నందా అనుసరించిన తీరును విమర్శిస్తూ ఆయన తక్షణం రాజీనామా యివ్వాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు మరికొందరు సభ్యులు సైతం నందా రాజీనామా యివ్వాలని డిమాండ్ చేశారు.

అంతకుముందు జరిగిన కేంద్ర కాబినెట్ సమావేశంలో ఈ పరిస్థితిని సమీక్షించారు. ఈ సమావేశంలో సైతం శ్రీ నందా పై విమర్శలు వచ్చాయనీ, విదుర్చినవారిలో కేంద్ర రైల్వే మంత్రి శ్రీ పాటిల్ కూడా ఒకరని లాబీవర్గాలవారు చెప్పారు.

శ్రీ నందా ప్రధానితో నిర్మొహమాటంగా వర్షాలుజరిగినట్లు లాబీవర్గాలవారు చెప్పారు. కార్యవర్గ సమావేశంలో ఆయనతన పైకెత్తిన విమర్శను, రాజీనామా డిమాండ్‌ను ప్రత్యేకించి ప్రస్తావించినట్లు వీరు చెప్పారు.

తన వైఖరిని వివరించిన మీదట శ్రీ నందా అంతిమనిర్ణయాన్ని ప్రధానికి వదలివేసినట్లు చెప్పబడుతున్నది.

అనంతరం శ్రీ నందా కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్‌తో సైతం సంభాషణలు జరిపారు.

### గోవధ నిషేధ ఉద్యమంసాగింపుకు గోల్వాల్కర్ పిలుపు

నాగపూర్, నవంబరు 8

గోవధ నిషేధ ఉద్యమాన్ని విరమించడం జరగకుండా నట్టుపలకుకొనసాగించవలసినదిగా గోరక్షణ మహాభియాన కమిటీకి నేడు ఆర్. యస్.యస్ నాయకుడు గోల్వాల్కర్ విజ్ఞప్తి చేశారు.

గోల్వాల్కర్ నేడొక పత్రికా ప్రకటన చేస్తూ నిన్న పార్లమెంటు ముందు జరిగిన ప్రదర్శనలో భీకర కాండను గోవధ నిషేధ ఆందోళను వ్యతిరేకించే శక్తులు దాడుల వహించాయని తాను నమ్ముతున్నానని అన్నారు.

### సిద్ధిపేటలో కమ్యూనిస్టుల అరెస్టులు

హైద్రాబాద్, నవంబరు 8

సిద్ధిపేటలో మొన్న అర్ధరాత్రి నుంచి పోలీసు దాడులు ప్రారంభించి కమ్యూనిస్టు కార్యకర్తల్ని అరెస్టు చేయటం ప్రారంభించారు.

ఇప్పటికి అరెస్టుచేసిన వారి పేర్లిలా:

శ్రీయుతులు ఎ. సి. రాజమల్లయ్య, ఎర్రబత్తిని నారాయణ, అబల మల్లియ్య ఆయన పోయినట్లు యిన్నయ్య, దామరెడ్డి (మార్కిస్టు) కొండ పుల్లయ్య.

### రాజధానిలో సభలు, ఊరేగింపులపై ఆంక్షలు

హైద్రాబాద్, నవంబరు 8

హైద్రాబాద్, సికింద్రాబాద్‌లలో ఊరేగింపులు, సభలపై ఆంక్షలు పెడుతూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు యిచ్చారు.

## కాల్పుల్లో గాయపడ్డ మరొక విద్యార్థి మృతి

### కరీంనగర్, జగిత్యాలలో ఉద్రిక్త పరిస్థితి

కరీంనగర్, నవంబరు 8

జగిత్యాల కాల్పుల్లో గాయపడిన మరో విద్యార్థి యీరోజు కరీంనగర్ ఆస్పత్రిలో మరణించారు.

మరో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగావుంది కరీంనగర్ జగిత్యాలలో పరిస్థితి ఉద్రిక్తంగా వుంది.

## శ్రీమక్దుం నిరాహార దీక్ష విరమణ

['విశాలాంధ్ర' విలేకరి]

హైదరాబాద్, నవంబరు 7

అప్పుల్ల బియ్యం ధరను 69 పైసలకు తగ్గించడానికి అవకాశముందా అన్న అంశంపై ఆహార కార్పొరేషన్ అధికారులతో చర్చించి, తగు నిర్ణయం చేయగలనని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి యిచ్చిన హామీపై ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు ప్రసిద్ధి ఉర్దూ కవి శ్రీ మక్దుం మొహియుద్దీన్ నేడు తన నిరాహారదీక్షను విరమించారు.

హరిజనబాలిక కుమారి అరుణ యిచ్చిన నారింజ రసం సేవించడం ద్వారా శ్రీ మక్దుం తన 12 రోజుల నిరాహార దీక్షను విరమించారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ కిసాన్‌సభ ప్రధాన కార్యదర్శి శ్రీ పై. వి. కృష్ణారావు, ఉర్దూ దినపత్రిక సియాసత్ ప్రధాన సంపాదకులు శ్రీ అబిడీ ఖాన్, అడ్వొకేట్ శ్రీ యూసూఫ్ సలీం, శ్రీమతి అబుల్ కమలాదేవి, డాక్టర్ రాజబహదూర్‌గౌడ్, శాసనసభ్యులు శ్రీ పి.కిషన్‌రెడ్డి, శ్రీ యస్. గిరిప్రసాద్, పార్లమెంటు సభ్యులు శ్రీ యల్లమందారెడ్డి, ఎస్. ఎస్. పి. నాయకులు శ్రీ బద్రీ విశాల్‌పిట్టి, పి.యస్.పి. నాయకులు శ్రీ జె. వెంకటేశం, ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కార్యదర్శి శ్రీ జోన్నలగడ్డ సత్యనారాయణ, హైద్రాబాదుపట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ అమీర్‌కాం యీ సందర్భంలో హాజరయ్యారు.

హైద్రాబాదులో నవంబరు 2 న ఆంధ్రప్రదేశ్ బంద్, ఉక్కు ఫ్యాక్టరీకై ఆందోళన, బియ్యం ధరను 69 పైసలకు తగ్గించాలి

(మిగతా 5 వ పేజీలో)

## ప్రణాళికా సాయానికి భారత సహాయ సంస్థ తొంటిచెయ్యి : ఎన్నికల వరకూ వేచిచూడాలట

పారిస్, నవంబరు 8

భారతదేశ చతుర్థ ప్రణాళికకు విదేశీ ద్రవ్యమారకం అవసరాలను గురించిచర్చించి నిమిత్తం "భారత సహాయకసంస్థ" దేశాల సమావేశం నిన్న యిక్కడ ప్రారంభమైంది ఈ సమావేశం రెండురోజులపాటు జరుగుతుంది. అయితే ఈ సమావేశంవల్ల భారతదేశానికి ఒరిగే దేమీ లేదనీ, ఈ సంస్థ సభ్య దేశాలు ఎక్కువభాగం భారతదేశానికి సహాయం చేయడానికి వచ్చే ఎన్నికలవరకూ వేచిచూడడం మంచిదని భావిస్తున్నట్లు చెప్పబడుతున్నది.

ప్రపంచ బ్యాంకు ఆధ్వర్యాన ఈ సమావేశం జరుగుతుంది. భారత పంచవర్షప్రణాళిక అవసరాలను గురించి పరిశీలించే నిమిత్తము బృహత్ పరిశీలన జరపడానికై ఈ బ్యాంకు బిల్ నాయకత్వాన ఒక పరిశీలన బృందాన్ని గత సంవత్సరం భారతదేశానికి పంపిన విషయం పాఠకులకు విదితమే.

భారతదేశ అవసరాలను గురించీ భారత ఆర్థిక పరిస్థితిని గురించీ తన అందనను బిల్ సమావేశంలో సభ్య దేశాలకు వివరిస్తాడు.

ప్రాజక్టేతర సహాయం భారతదేశం అప్పులను తిరిగి వాయిదావేసే అంశాల గురించి ఈ సమావేశం చర్చించ గలదని తెలుస్తుంది.

విశాలాంధ్ర

# విశ్వ విద్యాలయాలపై పోలీసుల రాజ్యం

విశ్వవిద్యాలయాలపై పోలీసు అధికారుల జులుం నానాటి మితి మీరిపోతున్నది.

నవంబరు 7 న అలహాబాద్ విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగిన ఘటనలే ఇందుకు తాజాకాణం.

ప్రధాని ఇందిరాగాంధి అలహాబాద్‌కు రావటానికి కొంచెం ముందుగా పోలీసులు అలహాబాద్ విశ్వవిద్యాలయ ఆవరణలోకి ప్రవేశించి ఇరవై మంది విద్యార్థులను అరెస్టు చేశారు. ఒకటికి రెండు సార్లు లాఠీలు ప్రయోగించారు. విద్యార్థు లందరినీ వెంటబడి తరిమారు.

"మా అనుమతిలేనిదే మీరెందుకు ఆవరణలోకి ప్రవేశించారు." అని ఉపాధ్యక్షులు ఆర్. కె నెహ్రూ పోలీసులను ప్రశ్నించగా మాకు లక్నోనుండి సరాసరి ఉత్తర్వు లొచ్చాయని వారు సమాధానం ఇచ్చారు. దీనినిబట్టి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపాలానీ ఉత్తర్వుల మేరకే ఈ దౌర్జన్యంఅంతా జరిగినట్లు స్పష్టం.

ప్రధాని ఇందిరాగాంధి ఎదుట ప్రదర్శనకు విద్యార్థులు సన్నద్ధమౌతున్నా రనీ,కనుక ముందుగానే తాము వారిని అరెస్టు చేయటానికి వచ్చామని పోలీసు అధికారులు సమాధాన మిచ్చారు.

ప్రధాని ఎదుట విద్యార్థులు ప్రదర్శన చేయ తలపెట్టటమే నేరమా? అట్టి ప్రదర్శనలను ముందుగానే అణచి వేయమని ప్రభుత్వం ఎందుకు ఉత్తర్వు లివ్వాలి? విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుని అనుమతి లేకుండా సరాసరి రాష్ట్రప్రభుత్వం పోలీసులను విశ్వవిద్యాలయ ఆవరణలోకి పురికించట మెందుకు?

ఇలాంటి రెచ్చగొట్టే చర్యలే విద్యార్థులలో అశాంతికి కారణమని ఇటీవలనే విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుల సభ తీర్మానించింది. ఐనప్పటికీ ఆ సూచనలను ఖాతరు చేయకుండా రాష్ట్రప్రభుత్వం వ్యవహరించటం కాంగ్రెసు ప్రభుత్వంలో పెరుగుతున్న నియంతృత్వ ధోరణికి తార్కాణం.

ఉత్తరప్రదేశ్ విద్యార్థి ఆందోళనోద్యమంలో ఇప్పటికి 3150 విద్యార్థులు అరెస్టు చేయబడ్డారు 1400 మందికి గాయాలు తగలగా, 9 మంది మరణించారు. ఎంతటి విస్తృత ప్రాతిపదికపై నిర్బంధ విధానం అమలు జరిగిందో దీనిని బట్టే తెలుస్తున్నది.

విశ్వ విద్యాలయోపాధ్యక్షులు ఆర్. కె. నెహ్రూ, తదితరులు ప్రధాని ఇందిరాగాంధిని స్వయంగా కలుసుకొని పై విషయాలన్నీ వివరించారు. పోలీసుల ప్రవర్తన లపట్ల తమ తీవ్రనిరసనను తెలియజేశారు జరిగినఘటనలపై న్యాయ విచారణకు డిమాండ్ చేశారు

అందుకు ప్రధాని ఏ సమాధానం ఇచ్చిందో తెలియదు బహుశా ముఖభావం వహించి వుండవచ్చు.

పోలీసుల సహాయంలో తప్ప పరిపాలించలేనినిస్సహాయస్థితిప్రభుత్వానికినేడు ఏర్పడుతున్నది. అన్ని వర్గాల ప్రజల అండను, ముఖ్యంగా విద్యార్థిలోకం అండను ప్రభుత్వం కోల్పోతున్నది ఇలా జరుగుతున్న కొద్దీ కేవలం దండప్రయోగంపై ఆధారపడాలనే ధోరణి తల ఎత్తుతున్నది. ప్రజావ్యతిరేక విధానాలను అనుసరించే ప్రభుత్వానికి పోలీసు బలంమీద ఆధారపడటం దుస్సహాపురో మార్గం దేను

మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ విద్యార్థులు, పోలీసు జులుంకు వ్యతిరేకంగానూ, విశ్వ విద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తికొరకు నెలలతరబడి ఆందోళన చేస్తున్నారు. ఆంధ్రలో విద్యార్థులు జాతీయ వాంఛ ఐన ఉక్కుఫ్యాక్టరీ సాధనకు పోరాడుతున్నారు. ఉస్మానియా విద్యార్థులు అదనంగా విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తి రక్షణకై ఆందోళన చేస్తున్నారు.

ఈ అన్ని సందర్భాలలోనూ నిర్బంధ విధానంద్వారా, ఉద్యమాలను అణచడమో లేక ఏవో తాత్కాలిక ఉపశమన చర్యలతో సమస్యను వాయిదా వేయటమో, లేకశాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారంటూ బెదిరించటమో తప్ప, విద్యార్థిలోకంలో సర్వవ్యాపితమైన అశాంతికి, తమ ప్రజా వ్యతిరేక విధానాలే మూలమని ప్రభుత్వం గుర్తించటంలేదు కనుకనే రోజురోజుకు నిరంకుశ, నియంతృత్వ ధోరణులు ప్రభుత్వ వర్గాలలో బలపడుతున్నాయి.

## ఢిల్లీ కాల్పులపై న్యాయవిచారణకు డిమాండ్

న్యూఢిల్లీ, నవంబరు 7

రాజ్యసభలోని జనసంఘ గ్రూపు నాయకుడు వాజ్‌పాయ్, లోక్‌సభలోని ఇండిపెండెంట్‌సభ్యుడు శ్రీ ప్రకాశ్‌వీరశాస్త్రి. ఢిల్లీ కాల్పులపై ఒక సంయుక్త ప్రకటనచేస్తూ గోవధ నిషేధ ప్రదర్శన సందర్భంగా అవాంఛనీయ శక్తులు కొన్ని హింసాకాండను ప్రేరేపించాయని ఆరోపించారు. ఇది గోవధ నిషేధం అన్న పవిత్ర లక్ష్యానికి కీడు కలుగచేసిందన్నారు.

ఈ ఘటనలు శాంతియుతంగా జరుగుతున్న ప్రదర్శన పరిస్థితిని విషమింప చేశాయన్నారు.

ప్రభుత్వం తక్షణమే న్యాయ విచారణ జరిపితే వాస్తవ పరిస్థితి బయటికి రాగలదన్నారు. ఈ కాల్పుల్లో మరణించిన, గాయపడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### భూపేష్ విమర్శ

భవిష్యత్తులో పార్లమెంటు భవనంముందు ఎలాంటి ప్రదర్శనలు జరపరాదని ప్రభుత్వం ఉత్తర్వు చేయడాన్ని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా నేడు రాజ్యసభలో నిశితంగా విమర్శించారు.

"సాధారణమాచ్ వ్యవస్థాపకులు శ్రీ నందా ఈ సమాధాన్ని ప్రాపంచిక సంబంధమైన మనదేశ నికృష్ట రాజకీయాలలోకి ప్రవేశపెట్టారు.

సాధుసమాజ్ నిర్మాత శ్రీ నందా క్షిప్త సమయంలో ప్రదర్శనల వద్దకు వెళ్ళి ప్రశాంతంగా పుండమనీ హింసాత్మక చర్యలకు పూనుకోవలదని విజ్ఞప్తి చేశారు. ఈ సాధువులు ప్రకటించే కోర్కెలపట్ల శ్రీ నందాకు సానుభూతి వుంది. గోవధ నిషేధాన్ని గురించి రాజ్యాంగంలోని 48 వ అధికారుల జులుం నానాటి మితి మీరిపోతున్నది.

నవంబరు 7 న అలహాబాద్ విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగిన ఘటనలే ఇందుకు తార్కాణం.

ప్రధాని ఇందిరాగాంధి అలహాబాద్‌కు రావటానికి కొంచెం ముందుగా పోలీసులు అలహాబాద్ విశ్వవిద్యాలయ ఆవరణలోకి ప్రవేశించి ఇరవై మంది విద్యార్థులను అరెస్టు చేశారు. ఒకటికి రెండు సార్లు లాఠీలు ప్రయోగించారు. విద్యార్థు లందరినీ వెంటబడి తరిమారు.

"మా అనుమతిలేనిదే మీరెందుకు ఆవరణలోకి ప్రవేశించారు." అని ఉపాధ్యక్షులు ఆర్. కె నెహ్రూ పోలీసులను ప్రశ్నించగా మాకు లక్నోనుండి సరాసరి ఉత్తర్వు లొచ్చాయని వారు సమాధానం ఇచ్చారు. దీనినిబట్టి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపాలానీ ఉత్తర్వుల మేరకే ఈ దౌర్జన్యంఅంతా జరిగినట్లు స్పష్టం.

ప్రధాని ఇందిరాగాంధి ఎదుట ప్రదర్శనకు విద్యార్థులు సన్నద్ధమౌతున్నా రనీ,కనుక ముందుగానే తాము వారిని అరెస్టు చేయటానికి వచ్చామని పోలీసు అధికారులు సమాధాన మిచ్చారు.

ప్రధాని ఎదుట విద్యార్థులు ప్రదర్శన చేయ తలపెట్టటమే నేరమా? అట్టి ప్రదర్శనలను ముందుగానే అణచి వేయమని ప్రభుత్వం ఎందుకు ఉత్తర్వు లివ్వాలి? విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుని అనుమతి లేకుండా సరాసరి రాష్ట్రప్రభుత్వం పోలీసులను విశ్వవిద్యాలయ ఆవరణలోకి పురికించట మెందుకు?

ఇలాంటి రెచ్చగొట్టే చర్యలే విద్యార్థులలో అశాంతికి కారణమని ఇటీవలనే విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుల సభ తీర్మానించింది. ఐనప్పటికీ ఆ సూచనలను ఖాతరు చేయకుండా రాష్ట్రప్రభుత్వం వ్యవహరించటం కాంగ్రెసు ప్రభుత్వంలో పెరుగుతున్న నియంతృత్వ ధోరణికి తార్కాణం.

ఉత్తరప్రదేశ్ విద్యార్థి ఆందోళనోద్యమంలో ఇప్పటికి 3150 విద్యార్థులు అరెస్టు చేయబడ్డారు 1400 మందికి గాయాలు తగలగా, 9 మంది మరణించారు. ఎంతటి విస్తృత ప్రాతిపదికపై నిర్బంధ విధానం అమలు జరిగిందో దీనిని బట్టే తెలుస్తున్నది.

విశ్వ విద్యాలయోపాధ్యక్షులు ఆర్. కె. నెహ్రూ, తదితరులు ప్రధాని ఇందిరాగాంధిని స్వయంగా కలుసుకొని పై విషయాలన్నీ వివరించారు. పోలీసుల ప్రవర్తన లపట్ల తమ తీవ్రనిరసనను తెలియజేశారు జరిగినఘటనలపై న్యాయ విచారణకు డిమాండ్ చేశారు

అందుకు ప్రధాని ఏ సమాధానం ఇచ్చిందో తెలియదు బహుశా ముఖభావం వహించి వుండవచ్చు.

పోలీసుల సహాయంలో తప్ప పరిపాలించలేనినిస్సహాయస్థితిప్రభుత్వానికినేడు ఏర్పడుతున్నది. అన్ని వర్గాల ప్రజల అండను, ముఖ్యంగా విద్యార్థిలోకం అండను ప్రభుత్వం కోల్పోతున్నది ఇలా జరుగుతున్న కొద్దీ కేవలం దండప్రయోగంపై ఆధారపడాలనే ధోరణి తల ఎత్తుతున్నది. ప్రజావ్యతిరేక విధానాలను అనుసరించే ప్రభుత్వానికి పోలీసు బలంమీద ఆధారపడటం దుస్సహాపురో మార్గం దేను

## ఆందోళన కొనసాగింపుకే విద్యార్థుల నిర్ణయం

### స్టూడెంట్స్ అకాడమీ విద్యార్థుల తీర్మానం

విజయవాడ, నవంబరు 8

స్టూడెంట్స్ అకాడమి విద్యార్థి ఫెడరేషన్ సమావేశం ఈ రోజు డి. రమేష్‌గారి అధ్యక్షతన జరిగింది.

శ్రీ రమేష్ మాట్లాడుతూ విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించాలని విద్యార్థిలోకం చేస్తున్న ఆందోళనను వివరించారు. మన ఉద్యమం జయప్రదం కాకుండా కృష్ణా జిల్లా కలెక్టరు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సాగించిన ఎత్తుగడలను తీవ్రంగా నిరసించారు. వారి చర్యలలో భాగంగానే విద్యార్థి నాయకులైన శ్రీ కొల్లి నాగేశ్వరరావు ప్రభృతులను అరెస్టు చేసి, వారికి ఎటి సంబంధం లేని కేసులను వారిపై బనాయించాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

తరువాత శ్రీ టి.జగన్మోహనరావు మాట్లాడుతూ విద్యార్థి నాయకులను నిర్బంధించినంత మాత్రంచే విద్యార్థి ఉద్యమాన్ని ప్రభుత్వం కాని దానితాబేదార్లుకాని దెబ్బకొట్టలేరన్నారు. అమర వీరులు భగత్సింగు చెప్పినట్లు కొంత మందిని అరెస్టు చేసిన మాత్రాన, కొంత మందిని చంపినమాత్రాన ఉద్యమం దెబ్బ తినదనీ,. పైగా వేలకు వేలు జాతీయ జెండాలు ఉవ్వెంతగల రన్నారు. నాయకుల్ని అరెస్టు చేసి నందువల్ల తమ ఉద్యమం ఆగదన్నారు. తోటి విద్యార్థిసంఘాలను కూడా కల్పుకోవల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. సమావేశానంతరం ఈ కింది తీర్మానాలను జె. వి. కృష్ణ ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించారు.

అక్రమంగా అరెస్టు చేయబడిన విద్యార్థి నాయకులు శ్రీ కొల్లి నాగేశ్వరరావు ప్రభృతులను విడుదల చేయాలి.

ఉక్కు ఫ్యాక్టరీ విషయమై నిర్దిష్ట ప్రకటన వెలువడేదాకా ఆందోళన సాగించాలి.

అమృతరావు చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. మృతవీరులకు జోహార్లు అర్పిస్తున్నాం.

## ఉక్కుఫ్యాక్టరీ ఆందోళనకు ఉయ్యూరు కమ్యూనిస్టుశాఖతో డ్రాటు

ఉయ్యూరు, అక్టోబరు 31

కృష్ణాజిల్లా ఉయ్యూరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ సమావేశం శ్రీ యరబ్బ వెంకటేశ్వరరావు అధ్యక్షతను జరిగింది.

విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం చేయకుండా నిరాకరించుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఒక తీర్మానం చేశారు. ఇందుకై నిరాహారదీక్ష కొనసాగించుతున్న శ్రీ అమృతరావు త్యాగమును అభినందించారు.

## పాత్రికేయులకు గోల్డ్‌బర్గ్ క్షమాపణ

బ రా స, నవంబరు 7

గతనెల జాన్సన్ బరానకు వచ్చిన సందర్భంలో అమెరికా రహస్య పోలీసుశాఖ ఉద్యోగులు చూపిన దురుసుతనానికి, అమెరికా శాశ్వత ప్రతినిధి ఆర్థర్ గోల్డ్‌బర్గు నేడు బ. రా. స. పాత్రికేయుల అసోసియేషన్‌కు క్షమాపణ చెప్పుచున్నారు.

తమ దేశ రహస్యపోలీసులు తనపట్ల గూడా అసమర్యాదగానే ప్రవర్తించారని ఆయన చెప్పుచున్నారు.

పై ఉపన్యాసంలో భారతదేశానికి చెందిన ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా విలేకరి శ్రీ రాఘవన్‌మీద కూడా అమెరికన్ పోలీసులు చేయి చేసుకున్న విషయం పాఠకులెరిగినదే.

## ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై తెరవెనుకగాథలో అదనపు సమాచారం

('విశాలాంధ్ర' విలేకరి)

న్యూఢిల్లీ, నవంబరు 8

గోవధ నిషేధాన్ని పూర్తిగా నిషేధించుకూ చట్టం చేయాలని సాధువులు జరుపుతున్న ఉద్యమానికి జనసంఘం నాయకత్వం వహించి నడుపుతోంది ధారత రాజధాని నగరంలో బృహత్ ప్రదర్శన జరిపి ఈ ప్రయత్నాలను వెనుకనుంచి హోమ్‌శాఖామంత్రి శ్రీ నందా ప్రోత్సాహించుచున్నారని కొందరు కాంగ్రెసువాదులే ఆరోపించుచున్నారు.

ఈ వాదనలో ఎంత సత్యమున్నదో స్పష్టంగా చెప్పలేకపోయినా సాధువులు ఆందోళన, దెబ్బలాటలకు నందా లొంగిపోయాడనంటే మాత్రం ఎలాంటి సందేహం లేదని, ఇక్కడ విజ్ఞులు భావిస్తున్నారు, అంతేగాదు, రాజధానీ నగరంలో జరుగుచున్న అనుమతి ప్రదర్శనలు, తదితరచర్యలపైన హోంశాఖ మెతకగా వ్యవహరించుటానే ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజాందోళనలపై కఠినచర్యలు తీసుకోవలసిందిగా నందా ఆంధ్రా ముఖ్యమంత్రిని ఒత్తిడిచేసినట్లు తెలుస్తున్నది.

విశాఖ ఉక్కుఫ్యాక్టరికై ప్రజాందోళనకారులు ఎక్కడో వున్నపుడు ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధాన మంత్రితో సంప్రదించి పులకొరకుదాజధానికివచ్చారు.సాంకేతిక నిపుణుల సలహాను పాటించటద్వారా ఆంధ్రుల న్యాయమైన కోర్కెను అంగీకరించ వలసిందిగా ముఖ్యమంత్రికేంద్రమంత్రుల చుట్టూ ప్రదక్షిణచేశారు. ఆ సమయంలో హోంశాఖ మంత్రి నందా, ప్లానింగ్ మంత్రి అశోక్ మెహతాలారలు ఆంధ్రలో శాంతి భద్రతల పరిస్థితి ఏమిటని ఆంధ్ర ముఖ్యమంత్రిని నిగ్గదీశారనీ, ఆందోళనను తుదముట్టించవలం ముఖ్యమంత్రికి చేతగాకపోతే, మంత్రివర్గాన్ని రద్దుచేసి అధ్యక్ష పరిపాలన ఏర్పడ స్థాపనని బెదిరించారని తెలుస్తోంది. దాంతో గాభరపడి బ్రహ్మానందరెడ్డి హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక. అమృతరావును ఏదో విధంగా ఒప్పించి నిరాహారదీక్షను విరమింపచేయవలసి నదని తిప్పులు పడ్డారని చెబుతున్నారు.

విశాఖలో ఉక్కుఫ్యాక్టరి సంస్థాపన విషయమై ఎలాంటి హామీ యివ్వ నిరాకరిస్తూ ప్రధానమంత్రి చేసిన ప్రకటన అశాభంగం కలిగించిందంటూనే ముఖ్య మంత్రి కిస్తున్న ప్రోత్సాహ ప్రోత్సాహాలను గురించి రాజకీయ దర్యాప్తు జరిపే నిమిత్తం పార్లమెంటు సభ్యులతో ఒక కమిషన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు.

## మరో ప్రపంచ యుద్ధప్రమాదాన్ని తెచ్చిపెడుతున్న అమెరికా చర్య

### సోవియట్ రక్షణ మంత్రి మాలినోవస్కీ హెచ్చరిక; చైనా ధోరణి సామ్రాజ్యవాదులకు ఉపకరిస్తున్నదని స్పష్టీకరణ

మాస్కో, నవంబరు 8

వియత్నాంలోను, ఆసియా ఇతర ప్రాంతాల్లోను అమెరికా సామ్రాజ్యవాదులు కొనసాగిస్తున్న దుష్టచర్యలు మరోప్రపంచ యుద్ధ ప్రమాదాన్ని హెచ్చిస్తున్నవని సోవియట్ రక్షణమంత్రి మాలినోవస్కీ నిన్న ఇక్కడ హెచ్చరించారు.

వియత్నాంలో అమెరికా కొనసాగిస్తున్న మారణ యుద్ధాన్ని ఆయన నిశితంగా ఖండించారు.

అక్టోబరు విప్లవ 49 వ వార్షికోత్సవ సందర్భంగా నేడిక్కడ రెడ్‌స్క్వేర్‌లో జరిగిన బ్రహ్మాండమైన సైనిక విన్యాసాల సందర్భంగా ఆయన ప్రసంగించారు.

సోషల్టిస్టు శిబిర ఐక్య కార్యాచరణను చైనా వ్యతిరేకించడం అమెరికా దుర్మార్గమును త్రిప్పి కొట్టడంలో అవరోధంగా పరిణమిస్తున్నదనీ, అమెరికా సామ్రాజ్యవాదులు నేరాలు చేయడానికి ప్రోత్సాహిస్తున్నదనీ ఆయన హెచ్చరించారు.

అణ్వస్త్రాలను సంపాదించడానికి ప్రయత్నంచేస్తున్న పశ్చిమజర్మనీ దర్యాప్తును ఆయన ఖండించారు.

అజేయమైన సోవియట్ ఎర్రసైన్యం బ్రహ్మాండమైన రాకెట్లు, టాంకులు, తుపాకులతో విన్యాసాలు ప్రారంభించడాన్ని దనగా మార్షల్ మాలినోవస్కీ లెనిన్ మసోలియం వేదికపైనుండి ఉపన్యసిస్తూ పై విధంగా అన్నారు.

సోవియట్ నాయకులతోపాటు, వేలాది సోవియట్ ప్రజానీకం, విదేశీ అతిథులు ఈ విన్యాసాలను నేత్రపర్వంగా తిలకించారు.

ఈ ప్రదర్శనలో ఎటువైపు త్రిప్పితే అటు తిరిగే తుపాకులు క్షేపణోపయోగపడే ఒక నూతన రకం బృహత్సాముధశకటం సైతంప్రదర్శిస్తున్నదని పాశ్చాత్య సైనిక పరిశీలకులు చెప్పారు.

## అక్టోబరు విప్లవ వార్షికోత్సవం చైనా నాయకత్వ నిర్లక్ష్య వైఖరి

పెకింగ్ నవంబరు 7

పెకింగ్‌లోని సోవియట్ రాయబార కార్యాలయంలో నేడు అక్టోబరు విప్లవ వార్షికోత్సవ సందర్భంగా జరిగిన సభల పట్ల చైనా నాయకత్వం అమిత నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది.

చైనా కమ్యూనిస్టుపార్టీ, ప్రభుత్వ ప్రతినిధులు నేడు హాజరైనంత తక్కువ స్థాయిలో ఏనాడూ హాజరైవుండలేదు.

పెకింగ్‌లో జరిగిన సోవియట్ విప్లవ వార్షికోత్సవంలో సాంప్రదాయకంగా జరిగే ఉపన్యాసాలుగానీ, టోస్టు ప్రతిపాదనలుగానీ తగినవి లేవు.

ఈ విందుకు చైనా కమ్యూనిస్టుపార్టీ, ప్రభుత్వ అగ్రనాయకులు ఒకేఒకవ్యక్తి విదేశాంగమంత్రి చెన్‌యీ హాజరైనారు. ఆయనతోపాటు పార్లమెంటరీ వైస్‌చైర్మన్ సోమోతో, తదితర క్రిందిస్థాయి ఉద్యోగులు కొంతమంది హాజరైనారు వారు సైతం ఈ విందుకు పది నిముషాలు ఆలస్యంగా రావడమేగాక విందు ముగియకముందే వెళ్ళిపోయారు.

చైనా, సోవియట్‌కు పంపిన అభినందన సందేశంలోనూ అలానే వుంది. 'సోవియట్ ప్రజానీకానికి అభినందనలు' అన్న వాక్యం తప్ప మరి ఇతర మేమీలేదు.ఈసందర్భంలో చైనాపత్రికలు "సోవియట్ రివిజనిజం"పై దుమ్మెత్తిపోయ నారంభించాయి. ఈ సందర్భంగానే గడ పీపుల్సుడైలీ సాంప్రదాయకంగా మొదటిపేజీలో సంపాదకీయం ప్రచురించే. ఈరోజు అలాంటి దేమీలేదు. గతంలో మామూలుగా జరిగే సోవియట్-చైనా మైత్రిసభ ఈ దఫా జరగక పోవడమేగాక ఇదే సందర్భంలో సినిమాశాలల అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సభకు చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ లాంటి అగ్రనాయకులు హాజరైనారు.

సోవియట్ ప్రస్తుత విధానాలపై అల్బీనియా కమ్యూనిస్టు పార్టీ మహానభలో చేసిన విమర్శ లంటూ నేడు దాదాపు చైనా వార్తాపత్రిక లన్నీ సోవియట్‌పై దుస్సాహిత్తి సోయడానికీ, సోవియట్‌లోని చైనా విద్యార్థులను తిరిగి పంపించిన చర్యను ఖండించడానికీ పేజీలకు పేజీలు ఉపయోగించాయి.

## సాధారణ ఎన్నికల్ని బహిష్కరించాలి

### శాసనసభ్యులు శ్రీ పి. వి. రమణ సూచన

అనకాపల్లి, నవంబర్ 7

ఆంధ్ర ప్రజలకు కేంద్రప్రభుత్వం చేసిన తీరని అన్యాయానికి నిరసనగా, జిల్లా పరిషత్తుల, పంచాయతీ సమితుల సభ్యులంతా తమ పదవులకు రాజీనామా లివ్వాలనీ, విశాఖఉక్కుఫ్యాక్టరీని ఆమోదించే పర్యంతం ఆంధ్ర ప్రజలు వివిధ పార్టీలకు వచ్చే జనరల్ ఎన్నికలను బహిష్కరించాలనీ, నిన్న తమ శాసనసభ్యుల సభ్యత్వానికి రాజీనామా యిచ్చిన కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ పి. వి. రమణ విజ్ఞప్తి చేశారు.

## సంతకాల ఉద్యమం

### అఖిలపక్ష కార్యాచరణ సమితి నిర్ణయం

విశాఖపట్నం, నవంబరు 7

నిన్న యిక్కడ సమావేశమైన అఖిలపక్ష కార్యాచరణ సమితి, యీ నెల 15 వ తేదీన విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తలపెట్టిన ప్రదర్శన సందర్భంలో ప్రభుత్వానికి అందజేసేందుకు ఒక మహజర్‌పై సంతకాలు సేకరించాలని నిర్ణయించింది.

ఆంధ్ర ప్రభుత్వం వెంటనే రాజీనామా యివ్వాలనీ, స్థానిక పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలనీ, మృతుల, క్షతగాత్రుల కుటుంబాలకు తగు పరిహారం యివ్వాలని యీ మహజరు కోరుతుంది.

## నర్సాపురం

పశ్చిమ గోదావరిజిల్లా నరసాపురంలో నేడు బంద్ ఉద్యమం జయప్రదంగా సాగింది.

బంద్‌ను విచ్ఛిన్నం చేయడానికి ముస్సిఎల్ చైర్మన్, కొందరు టౌన్ కాంగ్రెసు వారు కలిసి పోలీసుల సహాయంతో సకల ప్రయత్నాలుచేసి విఫలమయ్యారు. పట్టంలో అన్ని దుకాణాలు మూసివేసి ఆంధ్ర బంద్‌ను జయప్రదం చేసినారు. కాంగ్రెసు వారు కొట్టు మూసిన వారిని కమ్యూనిస్టులుగా పరిగణింపబడతారని ప్రచారం చేసినారు. అయినా అన్ని కొట్లు మూసివేసినారు.

ఈ విధంగా కాంగ్రెసువారు గతరాత్రి కొందరు పోలీసు ఉద్యోగులతోకలిసి, నిరాహారదీక్ష కొనసాగిస్తున్న విద్యార్థులను, రెండవ తారీఖున నిరాహారదీక్ష జరిపితే కమ్యూనిస్టుల ఆంధ్ర బంద్, సందర్భంలో జరిగే లాఠీ ఛార్జీలను, తుపాకి కాల్పులను విద్యార్థులుకూడా గురియావలసి వుంటుందని బెదరించినారు. గత రాత్రి తెల్లవార్లూ పోలీసుల సమ్మతితో మైకుల ద్వారా భయోత్పాతాన్ని కలిగించే రీతిలో ప్రతిపక్షీ తిరిగి ప్రచారం గావించారు.

ఇందువలన కొందరు విద్యార్థులు నిరాహారదీక్షలో పాల్గొనలేదు. అయినప్పటికి. అఖిలపక్ష కార్యాచరణ సమితి ఆధ్వర్యాన జరుపబడే నిరాహారదీక్ష శిబిరంలో శ్రీ శ్రీ పాద లక్ష్మీనరసింహంగారి నాయకత్వాన రెండవరోజు 7 గురు, నిరాహార వ్రతం జూనారు.

సాయంత్రం 3 గంటలకు బస్‌స్టాండ్ వద్ద నుండి ఊరేగింపు జయప్రదమైనది. యర్రమిల్లి నారాయణమూర్తి హాస్పిటల్ ప్రాంగణంవద్ద బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ దంటులూరి జగపతిరాజు, శ్రీ పడాల శ్యామసుందరరావు గార్లు మాట్లాడారు.

## నిరాహారదీక్ష కొనసాగింపు

నర్సాపురంలో విద్యార్థి నిరాహార శిబిరంలోను, అఖిలపక్ష కార్యాచరణ శిబిరంలోను. నిరాహారదీక్షలు మూడవరోజుకూడా అఖిలపక్ష కార్యాచరణ సమితి శిబిరంలో యిచ్చిన న్యాయవాదులతో 6 మంది నిరాహారదీక్ష జూనారు.

సాయంకాలం 6 గంటలకు రేడియో వార్తలు విని, అమృతరావుగారు నిరాహారదీక్ష విరమించారు అనంతరం, హైస్కూలు విద్యార్థులు, అఖిలపక్ష కార్యాచరణ సమితివారు, నిరాహార వ్రతం విరమించారు.

కళాశాల విద్యార్థులు, విద్యార్థినులు నిరాహార వ్రతం కొనసాగిస్తున్నారు. వీరు ప్రభుత్వ అంతిమ నిర్ణయం వినే వరకు దీక్ష కొనసాగిస్తూ వున్నారు.

4 వ తేదీ ఉదయం పదిగంటలకు కాలేజి విద్యార్థులు సుమారు 15 వందల మంది సంతపేటకెళ్ళి గడ్డి బొమ్మను తయారుచేసి, దానికేంచి తగులబెట్టారు.

## ఏడుగురాళ్ళ

రాష్ట్ర సమర సమితి పిలుపు ననుసరించి గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా పిడుగురాళ్ళలో నవంబరు 2 వ తేదీన పురుషుల కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యాన పూర్తి బంద్ జయప్రదంగా జరిగింది. ఆ క్రితం రోజు రాత్రి టౌన్ పెద్దలతోసహా యీ విషయము చర్చించి వారి సుముఖతను తీసికొని రెండవ తేదీ ఉదయం అన్నిపార్టీలుకలిసికార్యక్రమం మొదలు పెట్టాయి టౌన్‌కాంగ్రెస్ పెద్దలు బంద్‌నువిచ్ఛిన్నంచేయుటకు 12 గంటలవరకు తీవ్రమైన కృషి చేసినను విఫలమైనారు. 5 షిల్లర కొట్లుమాత్రము తెరిపించారు కాని అ దుకాణాలవారుకూడా సరుకులు మాత్రము అమ్మలేదు. ఆ దుకాణాల ముందు ఉభయ కమ్యూనిస్టుపార్టీలకార్యకర్తలుఆడ్డుగుగాపడుకొని పికెటింగు చేశారు. ప్రజలంతా కార్యకర్తల కార్యదీక్షను జయప్రదం చేయుటకు తోడ్పడినారు. కాంగ్రెస్‌వారి దౌర్జన్యములను ప్రజలు అసహ్యించుకొన్నారు.

## ఆంధ్ర ప్రజాందోళన పట్ల తంబు శాఖ పని వారి సంధీ భావం

ఏజయవాడ నవంబరు 8

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మించాలని ఆంధ్రప్రజలు చేస్తున్న న్యాయమైన ఆందోళనను బలపరుచుచూ, కేంద్రం చేసిన అన్యాయాన్ని నిరసిస్తూ, నిన్న యిక్కడ సమావేశమైన అఖిలభారత రైల్వేమెన్ యూనియన్ ఉద్యోగుల సంఘాల (అంధ్రా) కార్యవర్గాల సంయుక్త సమావేశం తీర్మానించింది.

## పోలీసు కాపలాతో గూడ్సుబళ్లు

### సికింద్రాబాద్ డివిజన్‌లో

హైదరాబాద్, నవంబర్ 8

పోలీసుబలగం కాపలాతో సికింద్రాబాద్ డివిజన్‌లో నిన్నటినుండి కొద్దిపాటిగా గూడ్సు బళ్ళ రాకపోకలు ప్రారంభమైనట్లు నిన్న యిక్కడ దక్షిణ మధ్య రైల్వేమండలం అధికారులు ప్రకటించారు.

పోలీసు బలగాలు అందుబాటులో వున్న మేరకు విజయవాడ సికింద్రాబాద్‌ల మధ్య ప్రయాణీకుల రైళ్ళను క్రమంగా పునరద్ధరిస్తున్నట్లు వారు తెలియజేశారు.

అయితే విజయవాడ డివిజన్‌లో మాత్రం రైళ్ళ రాకపోకల స్థితిలో ఎలాంటి మార్పు లేదు. ఢిల్లీ-మద్రాస్ జి. టి. ఎక్స్‌ప్రెస్, జనతా ఎక్స్‌ప్రెస్ బస్సు రాయచూర్, వాడి, సికింద్రాబాద్, కాజీపేట మీదుగానే వెళ్ళుతున్నవి.

## కాకినాడ గరల్స్ పాలిటెక్నిక్ విద్యార్థినుల దీక్ష

కాకినాడ, నవంబరు 7

ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన సందర్భంలో పట్టణంలోని వివిధ విద్యాసంస్థలలోని విద్యార్థులు ప్రారంభించిన లంచోళనలో గరల్స్ పాలిటెక్నిక్ విద్యార్థినులు కూడా పాల్గొన్నారు. బయటపు విద్యార్థినులు 24 గంటల దాన్నన నిరాహార దీక్షలో పాల్గొన్నారు, కేంద్ర ప్రభుత్వం వెంటనే విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పడానికి నిర్ణయించాలని వీరు కోరారు.

## కమ్యూనిస్టు శాసన సభ్యుల రాజీనామాలు

(1 వ పేజీ తరువాయి)

నేడిక్కడ పార్టీ కార్యాలయానికి పంపారు.

ఇవివరకు ప్రకటించినవారుకాక ఈ కింది శాసనసభ్యులు తమ రాజీనామాలను పంపారు.

శ్రీ పడాల శ్యామసుందరరావు (అచంట) శ్రీ పి. వి. రమణ (మునగపాక) శ్రీ కోడు గంట గోవిందరావు (అవ పల్లి).

వీరితో ఇంతవరకు రాజీనామాలు కలిసిన శాసన సభ్యులు 15 మంది.

## బందరులో ఆంధ్ర సారస్వత సమితి

బందరు, నవంబరు 2

బందరులోని ఔత్సాహిక యువ కవయితలు కలిసి ఆంధ్ర సారస్వత సమితిని విజ

# తమ హక్కులకై పోరాటంలో ఆదర్శప్రాయులైన ఆంధ్రప్రజలు

## రాజమండ్రి సభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్త జేజేలు

### ఉక్కు ఫ్యాక్టరీకై సాగుతున్న ఐక్య ఆందోళన జయప్రదం కాగలదని ప్రకటన

రాజమండ్రి, నవంబరు 7

ఆంధ్ర ప్రజానీకం తమ హక్కులకై పోరాడటంతో యావద్భారతప్రజలకు ఆదర్శయులనేవిషయాన్ని భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం మొదలగు అనేక సమస్యలపై వారు సాగించిన పోరాటాల చరిత్రరుజువు చేస్తున్నదనీ. నేడు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కె యావదాంధ్రజాతి సాగిస్తున్న ఐక్యాందోళనజయప్రదం కాకతప్పదని ఇటీవల ఇక్కడ జరిగిన బహిరంగసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేశ్‌గుప్త ఉద్ఘాటించారు

భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకులు అయిన శ్రీ భూపేష్‌గుప్త రాజమండ్రి వచ్చిన సందర్భంలో పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన ఆక్టోబరు 21 న శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి అధ్యక్షతను బ్రహ్మాండమైన బహిరంగ సభ జరిగింది.

(రాక పోకల ఆటంతరాలవల్ల ఈ ప్రసంగాన్ని ఆలస్యంగా ప్రచురించవలసి వచ్చిన విషయాన్ని పాఠకులు గమనింప ప్రార్థన — సం॥)

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ స్వాగతం చెప్పి శ్రీ గుప్తను పరిచయం చేశారు.

శ్రీ పంచ సుబ్బిరెడ్డి, శ్రీ రాజారావు, శ్రీ వెంకట్రావు వివిధ గేయాలను చదివారు.

జట్టులేబరు యూనియన్, టీచర్స్ ఫీనోసియేషన్, ప్రెస్సు, ఐ. ఎన్. టి. యు. పేపరు మిల్లు వర్కర్సు యూనియన్. స్వర్ణకార సంఘం, సిగర్ వర్కర్సు యూనియన్ వగైరా సంఘాల తరఫున శ్రీ గుప్తకు పూలమాలలు వేశారు.

తొలుత అధ్యక్షులు శ్రీ ప్రభాకరచౌదరి యిలా అన్నారు.

"ఆంధ్రదేశంలో ప్రజలభావాలు ఒకఉన్నత స్థాయిని అందుకున్న దశలో శ్రీ భూపేష్ గుప్త పర్యటన జరుపుతున్నారు. అయిదవ ఉక్కు ఫ్యాక్టరీని విశాఖలో నిర్మించాలని ఆంధ్ర ప్రజలంతా ఏకమై అడుగుతున్న దశలో, నవంబరు 2వ తేదీన 'బంద్' జరపాలని ఆంధ్ర ప్రదేశ్‌లో నిర్మాణకులు, ప్రభుత్వోద్యోగులు, వివిధరకాల ఇతర ఉద్యోగులు పూనుకొని సంసిద్ధమౌతున్న దశలో బియ్యం ధరలు తగ్గాలని ఆంధ్ర దేశంలోని వివిధ ప్రాంతాలలో ఆందోళన సాగుతున్నసమయంలో, నాగార్జున సాగర్ నిర్మాణం కొద్ది కోట్ల రూపాయల కొరత పేరుతో ఆగిపోయిన దశలో, వివిధ వస్తువుల అధిక ధరలతో ప్రతుకు అధ్వాన్నమౌతున్న దశలో, ప్రజల జీవనస్థాయిని పోరాటాలు సాగుతున్న దశలో, జరుగుతున్న ఈ పర్యటన ఉత్సాహం కలిగించేలా సాగగలదని ఆశిస్తున్నాను.

### విద్యార్థులవిశిష్టపాత్ర

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి రాజమండ్రి విద్యార్థులు చొరవను తీసుకున్నందుకు అభినందిస్తున్నాను. విద్యార్థులు ప్రతి జాతీయ పోరాటంలోనూ చొరవ తీసుకొని పోరాడుతూనే వున్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించినపుడు విద్యార్థులు సాధించడంలో అగ్రగామిగా వున్నారు. ఈనాడు అలాగేవున్నారు.

జాతీయోద్యమం రోజుల్లో గొయిలులాగి రైలుబండను ఆపడం ఒకభాగంగా వుండేది. ఇది కొత్తకాదు. సత్యాగ్రహాలు, నిరాహారదీక్షలు, రైళ్ళను ఆపడం ఇవన్నీ కలిసిఒకమిశ్రమపోరాటరూపం, ఆంధ్రరాష్ట్ర సాధనకోసం, ప్రజాస్వామిక హక్కుల కోసం, స్వాతంత్ర్యం, స్వేచ్ఛలకోసం, ఈ పద్ధతులన్నీ అవలంబించినవే, ఏభాషను చెందినవారు ఆభాషలో పాలించుకొనే ప్రజాస్వామిక హక్కును స్వాతంత్ర్యం రాక పూర్వం అంగీకరించి,స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెసు అధికారంలోకి వచ్చాక ఆ హక్కుని నిరాకరించినపుడు దానిని ఎలా సాధించాలో ఆంధ్రులుచూపారు. అదేవిధంగామహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలు సాధింపబడ్డాయి. ప్రజల పోరాటాలను కాంగ్రెసు ప్రభుత్వం తల బగ్గక తప్పలేదు. ఆంధ్రరాష్ట్రంవస్తే బాగుపడతా ఇన్ని సంవత్సరాలూ ఓపికపట్టాం. కాని అదేమీ కనిపించడంలేదు, దేశంలో ఆహారంకొరత విపరీతంగావుంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకోసం 125 కోట్లు ఖర్చుపెట్టాం. ఇంకా 30 కోట్లు కావాలి. ప్రస్తుతం 12 కోట్లు ఖర్చుపెడితే ముఖ్యమైన కాల్వలు త్రవ్వవచ్చు, వీటా 125 కోట్లు విదేశాలలో ఆహారధాన్యాలకు ఖర్చుపెట్టే ప్రభుత్వం 35 లక్షల టన్నులు ధాన్య పండించే ప్రాజెక్టుకి 12 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడానికి నిర్లక్ష్యం వహిస్తోంది. నాగార్జునసాగర్ పని పూర్తి చేయడం న్యాయమైన ప్రజాస్వామిక హక్కు.

ఈ విషయాలను పార్లమెంటులో వివిధ రాష్ట్రాలవారు గురించేలా మన వాంఛ పార్లమెంటులో ప్రతి పలించేలా శ్రీ గుప్త చేయగలరని ఆశిస్తున్నాను.

ప్రజలు బహు ప్రతిఘటనతో ముందుకు వస్తే ప్రభుత్వం ఆపలేదు. రాష్ట్రం రోసం సమైక్యంగా ఎలా నిలబడ్డామో అలాగే ఈనాడుకూడా పథకాలను విమర్శించి నిలబడి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని సాధించాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

### శ్రీ భూపేష్ ప్రసంగం

అనంతరం శ్రీ భూపేష్‌గుప్త యిలా అన్నారు:

"ఈనాడు అస్థిర రాజకీయ పరిస్థితులను గురించి ముఖ్యంగా మనం చర్చించుకోవాలి. ఈ నాటి ఆర్థిక దుస్థితికి కారణం కాంగ్రెసు 19 సంవత్సరాల అవినీతి పరిపాలన అనేది స్పష్టం. కాంగ్రెసు గుత్తపెట్టుబడిదార్లకే లాభదాయకంగా పరిపాలన కొనసాగిస్తోంది, భారతదేశంలో పెట్టుబడిదార్ల ప్రభుత్వాన్ని ఏర్పరచాలనే ప్రయత్నం వల్లనే ఈ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పెట్టుబడిదారీ విధానం ద్వారా ప్రజల సిరిసంపదలను అభివృద్ధి చేయాలన్న విధానం వల్లనే గుత్త పెటుబడిదార్లను బలపరుస్తున్నారు. ఆటోమేషన్ వగైరా పద్ధతులను ప్రవేశ పెట్టడం వగైరాచర్యల ద్వారా నిరుద్యోగం ప్రబలమయ్యేటట్లు చేస్తున్నారు.

ఈ విధానాల ఫలితంగా పారిశ్రామికంగా వెనుకబడివున్న ఆంధ్రదేశంలో అనేక సహజ సంపదలు కలిగివుండి అనేకరకాల అభివృద్ధికి అవకాశాలు వున్నాయి.

### పరిశ్రమల మంత్రిత్వశాఖ కాదు; పరిశ్రమలు ఆంధ్రకు నేడు అత్యవసరం

భారతదేశంలో ఎక్కువ ధాన్యాన్ని పండించే ఆంధ్రదేశం పారిశ్రామికంగా వెనుకబడివుంది. పరిశ్రమల మంత్రి, ఉక్కుశాఖామంత్రి సంజీవయ్యను సంజీవరెడ్డిని కేంద్రానికి పంపారు, కాని ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదు, ప్రజల మీదనే అన్నిభారాలూ వేసి, పెట్టుబడిదారీ విధానాన్ని బలపరుస్తున్నారు, ఆంధ్రప్రజలకి కావలసింది పారిశ్రామికాభివృద్ధి కాని పరిశ్రమమంత్రిత్వశాఖలు కాదు. పరిశ్రమల, ఉక్కుమంత్రిత్వశాఖలవల్ల ప్రజలకు జరిగేది దేమీలేదు.

నాగార్జునసాగర్ పని పూర్తి చేయడం ఎంతో అవసరం. ఇది ఆంధ్ర రాష్ట్ర సమస్య కాదు. భారతదేశ సమస్య. మనం 950 కోట్ల రూపాయలనుండి రు. 400 కోట్ల విలువగల ధాన్యాలను దిగుమతి చేసుకుంటున్నాం. రూపాయి విలువ తగ్గాక మరో యాభై కోట్ల విలువ పెరిగింది కానీ. 40 కోట్ల రూపాయలు ఖర్చుపెడితే ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంచవచ్చు. మరి ప్రభుత్వం దీనిని అమలు జరుపకపోవడానికి కారణం ఏమిటి? అవినీతికాదు? ధాన్యం దిగుమతి చేయడానికే అనే విధానానికి ఎదురుతిరిగినట్లవుతుంది. ఇది కేవలం దానిసవద్దతి.

### ఇందిర, కామరాజ్‌ల శుష్కప్రేమలు

కామరాజ్, ఇందిర ఆత్మవిశ్వాసంతో దేశపురోభివృద్ధికి పూనుకోవాలని అంటున్నారు. కాని నాగార్జునసాగర్ నిర్మాణాన్ని మధ్యలో ఆపుచేసి, అమెరికా చుట్టూ తిరగడం జాతీయతా? నాగార్జునసాగర్‌ని పూర్తిచేయడం గురించి మంత్రివర్గం చూడాలి కాని కాంగ్రెస్ సభ్యులు అలాచేయకుండా వారిలో వారు కీచులాడుకుంటున్నారు, సంజీవరెడ్డి బ్రహ్మానందరెడ్డి, సంజీవరెడ్డి, సంజీవయ్య, ఎన్నికలకోసం గ్రూపులుగా తయారైనారు. కేంద్రం నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సాయం చేయకపోతే రాజీనామా చేస్తానని చెప్పవలసింది, ప్రజానాయకులని వెనక్కి పెట్టి కేవలం అధికారంకోసం కుమ్ములాడుకుంటున్నారు.

### ఉక్కుఫ్యాక్టరీకై ఆంధ్రుల న్యాయపోరాటం

ఉక్కుఫ్యాక్టరీకోసం ఆంధ్రరాష్ట్రోద్యమం జరుగుతోంది. ఆంధ్రదేశం పారిశ్రామికంగా వెనుకబడిన కారణంగా కీలక పరిశ్రమల అభివృద్ధి జరగాలనే కోరికతో ఈ ఆందోళన జరుగుతోంది. ఈ ఆందోళనను అన్ని పార్టీలవారు కలిసి సాగిస్తున్నారు. విశాఖలోనే ఉక్కు ఫ్యాక్టరీ పెట్టాలని నిపుణుల కమిటీ చెప్పిందికాని ఇతరచోట్ల పెట్టమని చెప్పలేదు. ఆంధ్రరాష్ట్రం యితర రాష్ట్రాలతో పోలిస్తే పేదది. కాని చాలా మెరుకబడిన ప్రాంతం. దీని అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే శ్రద్ధ తీసుకోవాలి.

### ప్రజలపై ఎక్కుపెట్టిన ప్రభుత్వ తుపాకులు

ఈ ప్రభుత్వం ఇరవై నాలు గంటలూ ప్రజలు - ప్రజలు అంటూ ఆ ప్రజలనే తుపాకులతో కాలుస్తూ అనేక కష్టనష్టాలను గురిచేసింది. ప్రజా ఉద్యమాలను అణిచివేస్తున్నారు. స్పష్టమే ఉద్యమం అంటూనే అమెరికా జాన్సన్ చుట్టూ ప్రదక్షిణం చేయడానికి ఏమో ఒక మంత్రిని పంపుతున్నారు.

### సోషలిజం వల్లిస్తూ జాన్సన్ ప్రదక్షిణలు

సోషలిజం అంటూనే పెట్టుబడిదారీ విధానాన్ని అమలుజరుపుతున్నారు. ప్రజాశాసనాలను అమెరికా నిపుణుల సాయం కోరేక్షిష్ట దశలో పడ్డాం. కామరాజ్ చిట్కాలు పని చెయ్యవు. కామరాజ్ నాడార్ ఏ రాష్ట్రంలో కాంగ్రెసు కష్టదశ వచ్చినా అక్కడికి వస్తుంటారు. వారెక్కడికి వెళ్ళినా కాంగ్రెసు పూర్తి విజయవంతంగా వస్తుందంటున్నారు. కాని కేరళలో కాంగ్రెసు అధికారం కోల్పోయారు, బెంగాలులో కూడా అంతే, ఈ నాడు కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు అధికారంలోకి రాదని నా పర్యటన అనుభవంతో అంటున్నాను. కాని కామరాజ్‌నాడార్‌మాట నిజమో, నామాట నిజమో వచ్చేఎన్నికలు తేలుస్తాయి.

మనజాతీయ ఉద్యమం గాంధీజీ నాయకత్వాన జరుపబడింది. ఉద్యమం గాంధీగారి కత్వాన నడుపబడ్డప్పుడు దొమినియన్ ప్రతిపత్తి నుండి పూర్తి స్వాతంత్ర్యం కావాలని తీర్మానించి ఉద్యమం నడిపాం. కాని 19 సంవత్సరాల కాంగ్రెసు అవకతవక పరిపాలన అనంతరం తిరిగి పూర్తిస్వాతంత్ర్యం కావాలని అడగవలసివస్తోంది. స్వార్థపరత, బంధుప్రీతి, అవినీతి, పరిపాలనా యంత్రంలో పెరిగిపోయింది. దేశాన్ని పురోభివృద్ధికి బదులు అధోగతికి తీసుకుపోతున్నారు. అందుకు ప్రజలు సమ్మె, బంద్, సత్యాగ్రహాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నడుపుతున్నారు. విద్యార్థులలో తీవ్ర అశాంతిప్రబలుతోంది. విద్యార్థులుశాంతియుతంగానే వుండాలని అనుకుంటున్నారు. కాని పరిస్థితులు వారిలో అసంతృప్తి రెచ్చగొడుతున్నాయి. వారి చదువు ఖర్చు పెరిగిపోతోంది, కాలేజీలలో డబ్బు కలవారికి సీట్లు దొరికి, పేదవారికి దొరకడం లేదు, ఉపాధ్యాయులు తక్కువ జీతాలతో బాధపడుతూ తీవ్ర ఆందోళనచేస్తూ, ఈప్రభుత్వపు తప్పుడు విద్యావిధానాన్ని సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు.

### విద్యా సమస్యల పరిష్కారానికై పోలీసుల వినియోగం

విద్యార్థుల ఆందోళనను ఏ రూపంలోనైనా అణచాలని పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ని పిలిపించారు. విద్యాశాఖను పిలవడానికిబదులు పోలీసులను పిలిచి విద్యార్థులమీదికి రెచ్చగొడుతున్నారు. ఈ విధానంవల్లనే యూనీవర్సిటీ విద్యార్థులను హింసలకిలోను చేయడం, ఒక ప్రిన్సిపాలు చనిపోవడం జరిగింది. ప్రభుత్వం రాజకీయంగా, సాంస్కృతికంగా దిగజారిపోతోంది. పైనుండి క్రిందిదాకా వున్న అవినీతివల్ల విద్యార్థులలో అసంతృప్తి పెరిగి ఉద్యమం లేదింది.

### దేశం సర్వతోముఖ అభివృద్ధి చెందిందట!

గత 19 సంవత్సరాలలోనూ దేశం సర్వతోముఖాభివృద్ధి చెందిందని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించింది. ఎన్నికలను గురించి ఆమె అలా అంటే నా కభ్యంతరం లేదు. కాని ఇందులో ఎంత వాస్తవం వుంది, వారు కనీసం ప్రణాళికలనుచూడలేదు. గతంలో ఒక మంత్రిని ప్రణాళిక గురించి ఉపన్యసిస్తూంటే ఆ ప్రణాళికలో ఎన్ని పేజీలు వున్నాయని ప్రశ్నించాను. తెల్లముఖంవేశాడు. రిజర్వుబ్యాంకు రిపోర్టు చుట్టూలగోలీస్ రిపోర్టు తదితర రిపోర్టులు ప్రణాళికలవల్ల ఏమీ అభివృద్ధి జరగలేదని అంటున్నాయి. మరి శ్రీమతి ఇందిరాగాంధి అభివృద్ధి జరిగిందన్న తన రిపోర్టునైనా ఉపసంహరించుకోవాలి లేదా అభివృద్ధి జరగలేదన్న రిపోర్టులనైనా ఉపసంహరించుకోవాలి.

### అపారంగా జరిగిన అప్పుల అభివృద్ధి

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటన్‌లోనికి 1300 కోట్ల స్టెర్లింగులు బాకీ వుంది. 1951 సం॥ నాటికి మనకి విదేశీ అప్పు 32 కోట్ల రూపాయలు మాత్రమే. కాని అప్పు ఇప్పుడు అయిదేళ్ల కోట్లకి పెరిగింది. జాతీయ పునర్నిర్మాణానికి అప్పు చేయవలసివచ్చు. కాని జాతీయ పనుల కనీ సత్రమంగా వినియోగించి వుంటే, ఈ అప్పులో కొంతభాగాన్ని తగ్గించుకొని వుండవచ్చు. లోగడ 15 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేస్తే ఇప్పుడు ఎనభైలక్షల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేస్తున్నారు.

### ప్రజలపై భారం ప్రభువులపై క్షీరం

ప్రత్యక్ష పరోక్ష పన్నుల భారం ప్రజల మీద 58 కోట్ల నుండి 800 కోట్ల రూపాయలకి పెరిగింది. పూర్వం నియోగులు 30 లక్షలమంది వుంటే 3 ప్రణాళికల తరువాత ఒకకోటి ఇరవై లక్షలకి పెరిగింది. అవి నాల్గవ ప్రణాళిక తరువాత రెండుకోట్లకి మించవచ్చు నంటున్నారు. దేశంలో బ్రిటిష్ పెట్టుబడులు 200 కోట్లనుండి 800 కోట్లకి పెరిగింది. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి పూర్వం 27 పైసలకిచ్చే నడుము ఇపుడు ఒక రూపాయి అవుతుంది. ప్రజల సంపద పెరగడానికి ఇవన్నీ ఆదుంకడే, కారా బిర్లాల పెట్టుబడులు 100 రెట్లుపండి 700 కోట్లకు పెరిగింది.

బ్రిటిషువారు కాంగ్రెసువారిపట్ల ఉపయోగించినదానికంటె ప్రజలమీద కాంగ్రెసువారు ఎక్కువ దౌర్జన్యాన్ని వినియోగిస్తున్నారు. జనవరి నెలలో బెంగాల్‌లో 68 సార్లు తుపాకి కాల్పులు జరపడం 48 మంది మరణించడం. జాతీయ సమైక్యతను గురించి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెపుతాడు, బెంగాలు ప్రజలను కాల్చి చంపడానికి ఆంధ్ర పోలీసులని పంపాడు. ఈ విధంగా జాతీయ సమైక్యతని ప్రచారించాడు. దేశ రక్షణ చట్టంక్రింద దేశంలో అరెస్టు చేయబడ్డవారు లక్షమంది వరకూ వుంటారు. దేశంలో ఆహారోత్పత్తి మూడవ ప్రణాళికలో స్తంభించింది. పెరగలేదు. బంగారు కంట్రోలు తరువాత లక్షలాది స్వర్ణకారులు నిరుద్యోగులైనారు. పీ పన్నులవల్లా ప్రజలలో అసంతృప్తి పెరిగి ఉద్యమాలను నడుపుతున్నారు, వీటిని అణచడానికి అనేక నిర్బంధ విధానాలను ఉపయోగిస్తున్నారు. అవినీతి ప్రభుత్వంలో ఉప్పెత్తున పెరిగిపోయింది. ధర్మవేజనుగురించి ఏమీతెలియకుండా ఇరవై కోట్లహూపాయలు యిచ్చింది.

దేనికైనా విదేశీమారకం తక్కువగా వుందంటున్నారు. ఈలోట్లను భర్తీచేయడానికి విదేశీ వ్యాపారాన్ని జాతీయం చేయడంవల్ల పూర్వగలుగుతాం. పోవియట్ వస్తువులు పోషర్టు దేశాలలో, యూనైటెడ్ ఆరబ్ రిపబ్లిక్, తదితర ఆసీన దేశాలతో వ్యాపారాభివృద్ధి చేయవచ్చే లోట్లను నష్టపోకుండా చేసుకోవచ్చు. విదేశాల కివ్వవలసిన రుణాలను కొంతకాలం వాయిదా వేయవచ్చు. అలా వాయిదావేయడం అంతర్జాతీయ న్యాయమనిపించదు. అలాగే విదేశాలకు బోనస్, డివిడెండు, లాభాలు వగైరా రూపాలలో పోయేమొత్తాన్ని ఆపాలి. ఈ విధంగా దేశ ఆర్థికవిధానాన్ని స్థిరపరచుకోగలం.

దేశంలోని బ్యాంకులను జాతీయం చేయాలి. ఈ బ్యాంకులలోని డబ్బు 1,700 కోట్లు పెట్టుబడిదార్ల చేతిలోవుంది. ఆడబ్బుతో అనేక పరిశ్రమలను స్థాపించవచ్చు. నూనె పరిశ్రమలు అమెరికా, బ్రిటన్ల చేతిలోవున్నాయి. వాటిని జాతీయంచేయాలి, దేశంలోని గుత్త పెట్టుబడిదారుల చేతిలో ఆర్థిక విధానం కేంద్రీకరింపబడి వుండరాదు. దానిని బ్రద్దలు కొట్టాలి. ఆహార ధాన్యాల వ్యాపారం ప్రవేటు పెట్టుబడిదార్ల చేతిలోవుంది ధరలను వారు నిర్ణయిస్తున్నారు, ప్రభుత్వమే ఆహార పదార్థాల వ్యాపారాన్ని చేపట్టాలి. భూ సంస్కరణలను సక్రమంగా అమలు జరిపి పరిమితికి మించిన భూమిని భూస్వాములు చేతిలోనుండి తీసుకొని పేద రైతులకు పంచాలి. రైతులకు అప్పుల సౌకర్యం, సక్రమ ఎరువుల రవాణా చేయాలి. అపుడు ఉత్పత్తి పెరుగుతుంది.

నేటి వస్తువుల ధరల కనుగుణంగా కార్మికులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగుల జీతాలు పెరగలేదు. చిన్న పరిశ్రమదారులు, చిన్న వ్యాపారస్తులు చాలా చిక్కుల్లో పడివున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వ విధానాలను సమైక్యతగా ఎదిరించాలి.

విదేశీ విధానంలో మన ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని అవలంబించాలి. వీలయినన్నాం ప్రజల స్వాతంత్ర్య ఉద్యమాన్ని బలపరచి, బేషరతుగా అమెరికా యుద్ధాన్నం నుండి వెంటనే వైదలగాలని కోరాలి.

దేశంతో ధరలను కంట్రోలు చేయడోచేయడుచు ఉత్పత్తి ధర. దానిపై లాభం కాస్ట్ ఎక్కౌంట్ ద్వారా తేల్చి, నిర్దిష్టమయిన ధరలను నిర్ణయించాలి.

### దేశరక్షణ చట్టం రద్దు

ఈనాడు తాష్కెంట్ సరళి వ్యాప్తి చెందుతున్న రోజులలో దేశరక్షణచట్టం లని భగవంతుని ప్రార్థిస్తున్నానని నారో అన్నాడు. అలా చేయి పుంటే తాడు బాలాలాభమ తామని ఆయన చెప్పాడు. కాని నేను రెండు పార్టీలతోను ప్రయత్నిస్తున్నాను. కాపుకాసే చిట్కాలు పని చెయ్యవు. కామరాజ్ నాడార్ ఏ రాష్ట్రంలో కాంగ్రెసు కష్టదశ వచ్చినా అక్కడికి వస్తుంటారు. వారెక్కడికి వెళ్ళినా కాంగ్రెసు పూర్తి విజయవంతంగా వస్తుందంటున్నారు. కాని కేరళలో కాంగ్రెసు అధికారం కోల్పోయారు, బెంగాలులో కూడా అంతే, ఈ నాడు కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు అధికారంలోకి రాదని నా పర్యటన అనుభవంతో అంటున్నాను. కాని కామరాజ్‌నాడార్‌మాట నిజమో, నామాట నిజమో వచ్చేఎన్నికలు తేలుస్తాయి.

మనజాతీయ ఉద్యమం గాంధీజీ నాయకత్వాన జరుపబడింది. ఉద్యమం గాంధీగారి కత్వాన నడుపబడ్డప్పుడు దొమినియన్ ప్రతిపత్తి నుండి పూర్తి స్వాతంత్ర్యం కావాలని తీర్మానించి ఉద్యమం నడిపాం. కాని 19 సంవత్సరాల కాంగ్రెసు అవకతవక పరిపాలన అనంతరం తిరిగి పూర్తిస్వాతంత్ర్యం కావాలని అడగవలసివస్తోంది. స్వార్థపరత, బంధుప్రీతి, అవినీతి, పరిపాలనా యంత్రంలో పెరిగిపోయింది. దేశాన్ని పురోభివృద్ధికి బదులు అధోగతికి తీసుకుపోతున్నారు. అందుకు ప్రజలు సమ్మె, బంద్, సత్యాగ్రహాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నడుపుతున్నారు. విద్యార్థులలో తీవ్ర అశాంతిప్రబలుతోంది. విద్యార్థులుశాంతియుతంగానే వుండాలని అనుకుంటున్నారు. కాని పరిస్థితులు వారిలో అసంతృప్తి రెచ్చగొడుతున్నాయి. వారి చదువు ఖర్చు పెరిగిపోతోంది, కాలేజీలలో డబ్బు కలవారికి సీట్లు దొరికి, పేదవారికి దొరకడం లేదు, ఉపాధ్యాయులు తక్కువ జీతాలతో బాధపడుతూ తీవ్ర ఆందోళనచేస్తూ, ఈప్రభుత్వపు తప్పుడు విద్యావిధానాన్ని సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు.

### విద్యా సమస్యల పరిష్కారానికై పోలీసుల వినియోగం

విద్యార్థుల ఆందోళనను ఏ రూపంలోనైనా అణచాలని పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ని పిలిపించారు. విద్యాశాఖను పిలవడానికిబదులు పోలీసులను పిలిచి విద్యార్థులమీదికి రెచ్చగొడుతున్నారు. ఈ విధానంవల్లనే యూనీవర్సిటీ విద్యార్థులను హింసలకిలోను చేయడం, ఒక ప్రిన్సిపాలు చనిపోవడం జరిగింది. ప్రభుత్వం రాజకీయంగా, సాంస్కృతికంగా దిగజారిపోతోంది. పైనుండి క్రిందిదాకా వున్న అవినీతివల్ల విద్యార్థులలో అసంతృప్తి పెరిగి ఉద్యమం లేదింది.

### దేశం సర్వతోముఖ అభివృద్ధి చెందిందట!

గత 19 సంవత్సరాలలోనూ దేశం సర్వతోముఖాభివృద్ధి చెందిందని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించింది. ఎన్నికలను గురించి ఆమె అలా అంటే నా కభ్యంతరం లేదు. కాని ఇందులో ఎంత వాస్తవం వుంది, వారు కనీసం ప్రణాళికలనుచూడలేదు. గతంలో ఒక మంత్రిని ప్రణాళిక గురించి ఉపన్యసిస్తూంటే ఆ ప్రణాళికలో ఎన్ని పేజీలు వున్నాయని ప్రశ్నించాను. తెల్లముఖంవేశాడు. రిజర్వుబ్యాంకు రిపోర్టు చుట్టూలగోలీస్ రిపోర్టు తదితర రిపోర్టులు ప్రణాళికలవల్ల ఏమీ అభివృద్ధి జరగలేదని అంటున్నాయి. మరి శ్రీమతి ఇందిరాగాంధి అభివృద్ధి జరిగిందన్న తన రిపోర్టునైనా ఉపసంహరించుకోవాలి లేదా అభివృద్ధి జరగలేదన్న రిపోర్టులనైనా ఉపసంహరించుకోవాలి.

### అపారంగా జరిగిన అప్పుల అభివృద్ధి

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటన్‌లోనికి 1300 కోట్ల స్టెర్లింగులు బాకీ వుంది. 1951 సం॥ నాటికి మనకి విదేశీ అప్పు 32 కోట్ల రూపాయలు మాత్రమే. కాని అప్పు ఇప్పుడు అయిదేళ్ల కోట్లకి పెరిగింది. జాతీయ పునర్నిర్మాణానికి అప్పు చేయవలసివచ్చు. కాని జాతీయ పనుల కనీ సత్రమంగా వినియోగించి వుంటే, ఈ అప్పులో కొంతభాగాన్ని తగ్గించుకొని వుండవచ్చు. లోగడ 15 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేస్తే ఇప్పుడు ఎనభైలక్షల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేస్తున్నారు.

### ప్రజలపై భారం ప్రభువులపై క్షీరం

ప్రత్యక్ష పరోక్ష పన్నుల భారం ప్రజల మీద 58 కోట్ల నుండి 800 కోట్ల రూపాయలకి పెరిగింది. పూర్వం నియోగులు 30 లక్షలమంది వుంటే 3 ప్రణాళికల తరువాత ఒకకోటి ఇరవై లక్షలకి పెరిగింది. అవి నాల్గవ ప్రణాళిక తరువాత రెండుకోట్లకి మించవచ్చు నంటున్నారు. దేశంలో బ్రిటిష్ పెట్టుబడులు 200 కోట్లనుండి 800 కోట్లకి పెరిగింది. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి పూర్వం 27 పైసలకిచ్చే నడుము ఇపుడు ఒక రూపాయి అవుతుంది. ప్రజల సంపద పెరగడానికి ఇవన్నీ ఆదుంకడే, కారా బిర్లాల పెట్టుబడులు 100 రెట్లుపండి 700 కోట్లకు పెరిగింది.

బ్రిటిషువారు కాంగ్రెసువారిపట్ల ఉపయోగించినదానికంటె ప్రజలమీద కాంగ్రెసువారు ఎక్కువ దౌర్జన్యాన్ని వినియోగిస్తున్నారు. జనవరి నెలలో బెంగాల్‌లో 68 సార్లు తుపాకి కాల్పులు జరపడం 48 మంది మరణించడం. జాతీయ సమైక్యతను గురించి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెపుతాడు, బెంగాలు ప్రజలను కాల్చి చంపడానికి ఆంధ్ర పోలీసులని పంపాడు. ఈ విధంగా జాతీయ సమైక్యతని ప్రచారించాడు. దేశ రక్షణ చట్టంక్రింద దేశంలో అరెస్టు చేయబడ్డవారు లక్షమంది వరకూ వుంటారు. దేశంలో ఆహారోత్పత్తి మూడవ ప్రణాళికలో స్తంభించింది. పెరగలేదు. బంగారు కంట్రోలు తరువాత లక్షలాది స్వర్ణకారులు నిరుద్యోగులైనారు. పీ పన్నులవల్లా ప్రజలలో అసంతృప్తి పెరిగి ఉద్యమాలను నడుపుతున్నారు, వీటిని అణచడానికి అనేక నిర్బంధ విధానాలను ఉపయోగిస్తున్నారు. అవినీతి ప్రభుత్వంలో ఉప్పెత్తున పెరిగిపోయింది. ధర్మవేజనుగురించి ఏమీతెలియకుండా ఇరవై కోట్లహూపాయలు యిచ్చింది.

దేనికైనా విదేశీమారకం తక్కువగా వుందంటున్నారు. ఈలోట్లను భర్తీచేయడానికి విదేశీ వ్యాపారాన్ని జాతీయం చేయడంవల్ల పూర్వగలుగుతాం. సోవియట్ వస్తువులు పోషర్టు దేశాలలో, యూనైటెడ్ ఆరబ్ రిపబ్లిక్, తదితర ఆసీన దేశాలతో వ్యాపారాభివృద్ధి చేయవచ్చే లోట్లను నష్టపోకుండా చేసుకోవచ్చు. విదేశాల కివ్వవలసిన రుణాలను కొంతకాలం వాయిదా వేయవచ్చు. అలా వాయిదావేయడం అంతర్జాతీయ న్యాయమనిపించదు. అలాగే విదేశాలకు బోనస్, డివిడెండు, లాభాలు వగైరా రూపాలలో పోయేమొత్తాన్ని ఆపాలి. ఈ విధంగా దేశ ఆర్థికవిధానాన్ని స్థిరపరచుకోగలం.

దేశంలోని బ్యాంకులను జాతీయం చేయాలి. ఈ బ్యాంకులలోని డబ్బు 1,700 కోట్లు పెట్టుబడిదార్ల చేతిలోవుంది. ఆడబ్బుతో అనేక పరిశ్రమలను స్థాపించవచ్చు. నూనె పరిశ్రమలు అమెరికా, బ్రిటన్ల చేతిలోవున్నాయి. వాటిని జాతీయంచేయాలి, దేశంలోని గుత్త పెట్టుబడిదారుల చేతిలో ఆర్థిక విధానం కేంద్రీకరింపబడి వుండరాదు. దానిని బ్రద్దలు కొట్టాలి. ఆహార ధాన్యాల వ్యాపారం ప్రవేటు పెట్టుబడిదార్ల చేతిలోవుంది ధరలను వారు నిర్ణయిస్తున్నారు, ప్రభుత్వమే ఆహార పదార్థాల వ్యాపారాన్ని చేపట్టాలి. భూ సంస్కరణలను సక్రమంగా అమలు జరిపి పరిమితికి మించిన భూమిని భూస్వాములు చేతిలోనుండి తీసుకొని పేద రైతులకు పంచాలి. రైతులకు అప్పుల సౌకర్యం, సక్రమ ఎరువుల రవాణా చేయాలి. అపుడు ఉత్పత్తి పెరుగుతుంది.

నేటి వస్తువుల ధరల కనుగుణంగా కార్మికులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగుల జీతాలు పెరగలేదు. చిన్న పరిశ్రమదారులు, చిన్న వ్యాపారస్తులు చాలా చిక్కుల్లో పడివున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వ విధానాలను సమైక్యతగా ఎదిరించాలి.

విదేశీ విధానంలో మన ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని అవల

# రేడియో

గురువారం నవంబరు 10
శక 1888 ☆ కార్తీక 19

## విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, భక్తి రయం, ప్రసారవేళాలు; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా: 6-45 సూక్తి ముక్తావళి; 6-50 బజారుధరలు; 6-55 విరామసంగీతం; 7-00 తె. వా; 7-15 డి. పళపతి; 7-45 సంగీత శిక్షణ, దేశభక్తిగీతం; 8-00 అం. వా: 8-15 హిం. వా: 8-30 క్లారినెట్; 9-00 ప్రసార సమాప్తి.

11-45 మాధ్యమిక పాఠశాలలకు; 12-05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 క్లారినెట్; 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 హై. రిలే; 6-00 అం: వా: 6-05 వాద్య బృందం; 6-15 ప్రాం. వా: 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 వంటసీమలు: 7-0 తె. వా: 7-15 డీక్; 7-30 చతురంగం - రూపకం; 7-45 హై. రిలే; 8-30 రేడియో న్యూస్‌రీల్; 8.40 చిత్రతరంగిణి, సిల్మా సంగీతం; 8-55 ఈరోజు పార్లమెంటులో; 9-00 అం: వా: 9-15 వార్తలు; 9-20 విరామసంగీతం; 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం; 10-00 డి. పళపతి; 10-30 అం. వా: 10-35 జన గణ మన - సమాప్తి.

## హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా: 6-45 సూక్తి ముక్తావళి; 6-50 వాద్య గోష్ఠి; 7-00 తె. వా; 7-45 గేయ మాలిక; 8-00 అం. వా: 8-15 హిం. వా: 8-30 వి. రిలే; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 విజయవాడ రిలే; 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 స్త్రీలకు (ఉర్దూ); 1-30 అం. వా: 1-40 చిత్రపథి; 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన; 2-10 ఉ. వా: 2-20 కన్నడ పాటలు: 2-30 సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 గ్రామలక్ష్మి; 5-50 బాలవిహార్; 6-00 అం. వా: 6-05 ప్రాం. వా - ఉర్దూ; (హైద్రాబాద్ - కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా: 6-25 ముఖ్య ప్రకటనలు, 6-30 వ్యావసాయిక విషయాలు; 7-00 తె. వా: 7-15 డీక్; 7-30 వి. రిలే; 7-45 రాగం, తానం, పల్లవి; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-10 లలిత సంగీతం; 8-55 ఈరోజు పార్లమెంటులో; 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము; 10-00 బయాల్; 10-30 అం. వా: 10-35 హిం. వా: 10-40 వాతావరణసూచన - జన గణ మన - ప్రసార సమాప్తి;

## హైద్రాబాద్ - (బి)

## కడప

333.3 మీ. (900 కిలో సై)

సాయంత్రం 5-30 నుండి రా॥ 11-10వరకు, శనివారములు మాత్రము

## విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

## తిరుచినాపల్లి

80.42 మీ. (3335 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హై. ఎ. వలె; 7-45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోసై)

8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నము: 11.45 హై. ఎ. వలె; 12-05 ప్రసార సమాప్తి.

12-30 హై. ఎ. వలె. 1-00 ధర్మపురి రామమూర్తి; 1-30 హై. ఎ. వలె; 2-10 ధర్మపురి రామమూర్తి; 2-20 హై. ఎ. వలె; 2-30 ప్రసార సమాప్తి.

62.50 మీ. (4800 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె. వా: 7-15 హై.ఎ.వలె; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 హై. ఎ. వలె; 10-00 సావిత్రీ సత్యమూర్తి; 10-30 హై. ఎ. వలె; 10-40 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

## మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, సంగీత గానం; 6-40అం.వా: 6-45 సంగీతామృతం; 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి; 7-30 రాగం, తానం, పల్లవి; 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ లెయిబిగళ్; 1-00 పాశ్చాత్యసంగీతం; 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

(5-30నుండి6-40వరకు 60.98 మీ.సైగూడా)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం.వా: 6-05 ప్రాంతీయ లెయిబిళ్; 6-20 స్థానిక ప్రకటనలు - కార్యక్రమ వివరణ; 6-45 ప్రసంగం (తమిళం); 7-00 తె. వా: 7-15 వాద్యసంగీతం; 7-30 విశ్వవిద్యాలయాలకు; 8-00 ఆంగ్లం; 8-15 అంజలి; 8-30 రేడియో న్యూస్‌రీల్; 8-45 వాద్య సంగీతం; 9-00 అం. వా: 9-15 వార్తలు; 9-30 వి. రిలే; 10-10 వాద్యగోష్ఠి; 10-30 అం. వా: 10-35 [illegible] - జన గణ మన - ప్రసార సమాప్తి.

# పశువ్యాధులు: వాటికి చికిత్సలు

పశువుల ప్రాణాలు తీయక, బాధించే అంటు వ్యాధులలో 'గాలికుంటు' ముఖ్యమైనది. తొలకరి చినుకులు కురిసే తరుణంలో, కర్షకుడు హర్షంతో సాగుకు సిద్ధమయ్యే సమయంలో, పని చేసే పశువులకు ఈ వ్యాధి సోకి, వ్యవసాయమునకు ఆటంకం కలిగించి కృషీవలుని బాధిస్తూంది.

ఈ అంటువ్యాధి పెద్ద పశువుల ప్రాణాలను కోరక, దూడలను మాత్రమే బలితీసుకొంటూంది. ఈ వ్యాధి అతి సూక్ష్మక్రిముల (Virus) వలన వస్తూంది. ఇది చాలా త్వరగా, పశువులలో వ్యాపించి, విజృంభించుతుంది. ప్రాణనష్టము లేకున్నా, పని సమయం కలిగించి, సకాలంలో యిష్టప్రకారం సాగు చేయవలసిన రైతును యిబ్బంది పెట్టడంలో ఈ వ్యాధి మేటి గాంచినది.

ఈ వ్యాధి సోకకుండా చూడటమే ఉత్తమం. ఒకవేళ సోకినా త్వరగా తగ్గేటట్టు ఔషధాలు నిప్పించడం చాలా అవసరం. ఇంత కష్టాన్ని నష్టాన్ని కలుగజేసే వ్యాధి నివారణోపాయాన్ని గురించి, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలుసుకోవడం రైతుల దర్మం.

ఈ వ్యాధి పశువులలోనేగాక, గొడ్డెలలో, మేకలలో, పందులలో మరికొన్ని జంతువులలోకూడా సంభవిస్తూంది.

మేకకొరకు కొండ ప్రదేశాలకు పశువుల మందలను పంపినపుడు, ఇవి తిరిగివస్తూ ఈ వ్యాధిని వెంట తెచ్చును, ఈ వ్యాధి త్వరత్వరగా ఒక పశువునుండి ఇంకొక పశువుపు వ్యాపించును. ఇది, పశువుల మందలో కలసి తిరగడంవల్ల వ్యాధితోవున్న జంతువు జొల్లువల్ల, గాలివల్ల కూడా కొంత దూరంలోవున్న పశువులకీవ్యాధి సంభవించును. ఎండిన మలమద్వారా, వ్యాధితోవున్న పశువు వదలిన మేతమేసిన ఆరోగ్యంగావున్న పశువులకు ఈ వ్యాధి అంటుకొనును. మనుషులవల్ల కూడా ఇది ఒక పశువునుండి ఇంకొక పశువుకు సంభవించడం జరుగుతుంది.

ఈ వ్యాధి సోకిన ఒక వారం రోజుల తరువరి పశువు ఉష్ణోగ్రతలో పెరుగుదల కనిపిస్తుంది. (జ్వరం వస్తుంది) నెమరు వేయడంకూడా తగ్గిస్తాయంది. ఈ జ్వరం వచ్చిన రెండు మూడు రోజులలో, పెదవుల లోపలి భాగాలలో, నాలుకమీద, చిగుళ్ళమీద గిట్టలమధ్యన, గిట్టల పైభాగాన, దవడల లోపలిభాగాన బొబ్బలుకనిపిస్తాయి. ఆవులలో పొదుగుమీద, వన్నులమీదకూడా ఈబొబ్బలు కనిపిస్తాయి. ఈబొబ్బలే పగిలి పుండ్లుగా మారుతాయి. ఈ పుండ్లవల్ల పశువు మేత మేయక నోటినుండి తొలును దారాలవలె కారుతుంది. కాలి గిట్టలమధ్యన పుండ్లు వుండడంవలన పశువు సరిగా నడవలేక కుంటుతుంది.

ఈ వ్యాధివల్ల గుండె, కండరాలపై భారం పడును, పెద్ద పశువులు దీనికి తట్టుకొనే శక్తి కలిగియుండుటవలన మరణింపవు. చిన్నవి చనిపోవును.

వ్యాధి సోకిన జంతువులకు, మంచి ఆహారాన్నిచ్చి, శుభ్రమైన ప్రదేశంలోవుంచి, విశ్రాంతి నివ్వాలి. పుండ్లను శుభ్రముగా 'పర్మాంగనేట్ లోషన్'తోగాని, బోరిక్‌లోషనుతోగానికడగడంతప్పనిసరి. కడిగినపుండ్లపై ఈగలు వాలకుండా వేప నూనెను వ్రాయడం గాని, తెల్లని శుభ్రమైన గుడ్డను కట్టడంగాని ముఖ్యం. పుండుమీద, సల్ఫానిలమైడ్‌పొడిని గాని, కురదా వుండల పొడినిగాని, పసుపును గాని వేపనూనెతో కలిపి లేపనం చేయడం కూడా మంచిదే.

వ్యాధి సోకిన పశువులను వేడుచేసి, ఆరోగ్యంగావున్నపశువులకు టీకాలువేయుంవడం చాలా మంచిది. అత్రద్ధ చూపినచో పశువు గిట్టలు రాలిపోయే అవకాశాలుండడం వలన మందులు వాడడం మరవ కూడనిపని, గిట్టలు రాలినచో పశువుకు కుంటితనం శాశ్వతంగా నిలుస్తూంది.

దీని నిర్మూలనకు టీకాలు వేయించడము, చనిపోయిన పశువులను కాల్చడం ముఖ్యం.

ఈ వ్యాధినుండి బాగుపడిన తర్వాతకూడా పశువులలో అంతగా మొదటివలె చురుకుదనం చూపదు. అందువల్ల ఈ వ్యాధి సోకకుండా పశువుల రక్షించు కొనుటకు ప్రతి రైతు ప్రయత్నించాలి. ఆరోగ్యమైన పశువులతో అనుకొన్న విధంగా సకాలంలో సాగు చేసి ద్విగుణీకృత ఫలసాయాన్ని సాధించాలి.

## జబ్బవాపు

ఆరోగ్యంగా, బలంగావున్న పశువులు, గొర్రెలు, పందులు ఈ వ్యాధికి గురియగును. ప్రపంచమంతటా వ్యాపించియున్న ఈవ్యాధి మనదేశంలో పశువుల మరణానికి ఒక ముఖ్యమైన కారణంగా చూచింది. ఈవ్యాధివేవలం కంఠాలకు సోకి ముఖ్యంగా ముందుకాలు వైభాగాన్నో లేక వెనుకకాలు వైభాగాన్నో ఆధారంచేసుకొనును. ఇది ఒక సూక్ష్మజీవి (Bacteria) వల్ల సంభవించును.

ఈ సూక్ష్మజీవులు మట్టిలో విరివిగా నెలవై యుండును. గడ్డిగల ప్రదేశములో ఈసూక్ష్మజీవులుండి, పశువులు మేయునపుడు దేహంలోకి ప్రవేశించును. ఆహారంలో కలసి ప్రవేశించి ఆ తర్వాత రక్తంతో కలసి దేహంలోని కొన్ని ముఖ్యమైన స్థానాలను స్థావరాలుగా నేర్పరుచుకొనును. ఏదైనా గాయము గాని, ఏవిధమైన పుండుగాని దేహంమీద వున్నచో వాని ద్వారా ఈ సూక్ష్మజీవులు లోనికి ప్రవేశించును, గొడ్డెలలో ఈ వ్యాధి లక్షణాలు అంతగా ప్రకటితమవవు. కాని వయసుతో సంబంధము లేకుండా గొడ్డెతలు వ్యాధి సంభవించును. పశువులలో మాత్రం ఇది చిన్న వయసులోవున్న ఆరోగ్యకరమైన వానినే ఆశ్రయించును.

ఈ వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులు దేహంలో ప్రవేశించిన వారం రోజులలోపుననే పశువులలో వ్యాధి లక్షణాలు ప్రస్ఫుటమగును. లక్షణాలలో ముఖ్యముగా కనిపించునవి, విపరీతంగా వంటుట, జ్వరముతో బాధపడుట. నీరసంగా వుండుట. పై లక్షణాలే కాక ముందులేక వెనుక జబ్బుమీదనైన మొదలైనవాని క్రమంగా మెడమీదికి, వీపుమీదికి ప్రాకును. ఈవాపు మొదట చిన్నగా అంటుకొన్నచో వేడిగానుండి, పశువు దొడకలి గుండును, వ్యాధి పెరిగిన కొలది వాపునాడా మెడనుగూడ పోవును. ముదిరిన తర్వాత వాపును తాకినచో ఒకవిధమైన వస్తువు పని వాపును తాకినచో ఒకవిధమైన వస్తువు పని చేయును. మొదటివలె వేడిగాసుండక చల్లగా మారిపోయి పశువుకుబాధహూడా అనిపించదు. కండరాలు తెలియుచుండానేకదలాడుట గమనించవచ్చు. శ్వాసపీల్చడం శ్రమగాపుండును.

ఈ వ్యాధి ముదిరిన ఒకటి, రెండు రోజులలో పశువు మరణించును. మరణించిన పశువును పరీక్షించుటకు, వాచిన జబ్బును కోసి చూసినచో నల్లగా మారిన కండరాలు, ఎండిపోయి కనిపించును. ఆ కనలిన కండరాల దరిదాపులలోవున్న భాగం రక్తంతో కలసి మెత్తగా స్పాంజిలా కనిపించును.

మట్టిలోనుంచి పశువులలో ప్రవేశించే ఈ సూక్ష్మజీవుల నరికట్టుటకు ప్రయత్నించడం మంచిది. అందువల్ల ఈ వ్యాధిచే మరణించిన జంతువులను కాల్చడంగాని, లోతు గోతులలో మన్నంవల్లి పూడ్చడంగాని మంచిది.

వ్యాధి సోకకముందే జంతువులకు టీకాలు వేయించడం ఉత్తమమైన మార్గం.

గొర్రెలమందలు ఈవ్యాధికి గురికాకుండా ఎప్పటికప్పుడు పశువైద్యుని సహాయాన్ని, సలహాలను పొందడం మంచిది.

ఈ వ్యాధికి వేసేటీకాలు పశువులు జీవితాంతం రోగనిరోధకశక్తిని ప్రసాదించవు కావున తరచుగా వైద్యుని సలహా నేకరించాల్సిన అవసరం వుంటుంది.

తమ ధర్మాన్ని తెలుసుకొని, తమ పశువుల నారోగ్యంగా వుంచుకోవాలని ప్రజలంతా నిర్ణయించుకొన్నచో, వైద్య సహాయంతో ఈవ్యాధిని నిర్మూలించడం అచిర కాలంలో జరగగలదు.

## పారుడు వ్యాధి

పశుసంపద మానవుని నిరిసంపదలకు మూలాధారం. వ్యవసాయ రంగాభివృద్ధికి, ఆహార సమృద్ధికి పశుగణాభివృద్ధి చాలా ముఖ్యము, భారతదేశంలాంటి వ్యావసాయక దేశానికి, పశువుల ఆరోగ్యం, అభివృద్ధి చాలా అవసరం త్రప్పకుండా. పరోక్షంగా మానవునికి సాటిలేని సహాయాన్నందిస్తున్నాయనడంలో అతిశయోక్తిలేదు. పాలు, పెరుగు, మాంసము, చర్మము, మొదలయినవి వీని వల్లనే లభించుచున్నవి. ఆహారంగావాడుకునే జంతువుల ఆరోగ్యాన్ని, పనికోసం వాడుకొనే పశువుల క్షేమాన్ని చూచడం మానవుని కర్తవ్యం. వివిధ వ్యాధులనుండి జంతువులను రక్షించి, తగిన తీరుగా శ్రద్ధచూపినచో పశుసంపద పెరిగి ఇటు మానవునికి, అటు దేశానికి చాలా మేలుజరిగే అవుతుంది.

పల్లెలలో నివసించే కర్షకులను, పట్టణాలలో వారితో నడిపే పటువాళ్లను, హార్వహీనులైన వసిపాపలను, ఆహారాన్ని తీసుకోలేని రోగులను సాకేవి పశువులేకదా! ఏవిధంగా చూసినా మన దేశంలోనేకాక, ప్రపంచమంతటా పశువులనేవ. వాటివల్ల లభించే వస్తువుల విలువ ముఖ్యమైనదేకాక, మెచ్చుకోతగినదికూడా! పశువులు అనేక వ్యాధులతో బాధపడడం, వైద్య సహాయం సరియైన వేళలో లభించక మరణించడం మనకందరికీ తెలిసిన విషయమే. కాబట్టులతో సాగుచేసి కడుపునింపుకొనే సన్నకారు రైతుకు, ఎద్దు వ్యాధితో బాధపడిన, మందులేక మరణించిన, తీరని నష్టానికి గురికావడం సహజంకదా:

పశువులలో ఆకస్మాత్తుగా వచ్చే కొన్ని వ్యాధులను గురించి తెలుసుకోవడం, పశు సంపదకలవారి కెంతైనా అవసరం అవ్యాధులనుండి పశువులను, రక్షించుకోవడానికి తగినపద్ధతులు తీసుకోవడానికి దగ్గగగా యున్న వైద్యుని సంప్రదించడానికి ఇది చాలా సహకరిస్తూంది.

పశువులకు ప్రాణాపాయాన్ని కలిగించే కొన్ని ముఖ్యమైన వ్యాధులలో పారుడువ్యాధి (Rinderpest) మొదట చెప్పుకోవలసిన వ్యాధి. దీనికి కొందరు 'మనర' అని కూడా అంటారు. ఒక్కొక్కచోట ఒక్కొక్క విధంగా పిలవబడిన ఈ వ్యాధి లక్షణాలు, పరిణామాలు మాత్రం ఒక్కటే.

ఈ వ్యాధి కొండ ప్రదేశాలలో, ఆడవులలో నివసించే పశువులకు బాగా సోకడం, దానివల్ల మరణించడం జరుగుతుంది. ఈ వ్యాధిని వ్యాపించజేసే సూక్ష్మజీవులు వన్యమృగాలలో గుప్తముగా నుండును. ఇది అంటువ్యాధి కావడంవల్ల ఆ మృగాల నుండి పశువులకు సంభవించును. ఈ సూక్ష్మక్రిమి సాధారణమైన సూక్ష్మదర్శినిలో కూడా కనిపించదు. ఈ వ్యాధికి వయసుతో సంబంధములేదు.

ఈ వ్యాధి మూలంగా మరణించే పశువులసంఖ్య ప్రతిసంవత్సరానికి మనదేశంలో రమారమి ఒక లక్షవరకని లెక్కలుతేలినది. లక్షలాది పశువుల భక్షించే ఈ భయంకరమైన వ్యాధి నిర్మూలనం మనకు ముఖ్యము కదా!

ఇది ముఖ్యంగా గోవులను, ఎద్దులను, గేదెలను, గొడ్డెలను మొదలైన నెమరువేయు జంతువులను ఆశ్రయించి, బలితీసుకొనును. మేకలలో, గొడ్డెలలో అంత నష్టం కలిగించకున్నా, పశువులలోమాత్రం అపారమైన నష్టాన్ని కలిగించును.

ఇంతటి నష్టాన్ని కలిగించే వ్యాధి లక్షణాలను, అరికట్టే విధానాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి కొంత తెలుసుకోవడం పశువులు కలవారికి ఎంతైనా అవసరం.

పారుడువ్యాధి సోకిన పశువు ముసుటుకొని, బద్దకంగావుండును. సాధారణమైన వలాకీతనం పశువులో కనిపించను. మేత మేయదు, నెమరువేయదు, మూసుకొనును. మొదట జ్వరముతో, మలబద్ధకముతో బాధపడును, రెండుమూడు రోజులగడచిన తర్వాత కళ్ళనుండి, ముక్కునుండి నీళ్ళు కారుతుంది. ముక్కునుండి నీళ్ళు కారడం ప్రారంభమగును. నోటిలోబొబ్బలు లేచును. పగిలి పుండ్లుగామారును. ఇవి తవుడువల్లిన విధంగా దక్కుగా కనిపించును. భరించరాని దుర్వాసన ప్రారంభమగును, ఈ బొబ్బలు, పుండ్లు, నాలుకక్రింద పెదవుల లోపలిభాగములో చిగుళ్ళనందున వక్షముమీద, కడుపుక్రింది భాగమునకూడా కొన్నిమార్లు కనిపించును.

ఈవ్యాధికి ఇంకొక ముఖ్యమైన లక్షణం విరామం లేకుండా పారడము. ఈ పారడము ధారవలె ఎడతెరిపి లేకుండా జరుగును. ఈ పారడంవల్లనే పశువు దేహంలోని నీరంతా వెలుపలికివచ్చి పశువు ఎండిపోయినట్టు కనిపించును. ఈ పారడంవల్లనే పశువునీరసించి చిక్కిపోయి, బలహీనంగా తయారగును.

వైద్య సహాయం లేకున్నచో ఈ వ్యాధి సోకిన పశువు 10 లేక 15 రోజులలో మరణించును. సామాన్యంగా ఈ వ్యాధిసోకినచో 100కి 20 నుండి 80 వరకుమరణించును.

మరణించిన పశువు కళేబరాన్ని పరీక్షిస్తే పేగులు ముక్కలుపడి, కందిపోయి కనిపించును. అవయవములన్నీ పాలిపోయి రక్తము చిక్కగా, నల్లగా కనిపించును. ప్లీహము పరిమాణముకూడా చాలా పెరిగిపోవును. పిత్తకోశము తెల్లగామారిపోవును.

ఈవ్యాధిలక్షణములనుగుర్తించి, ఈవ్యాధి సోకిన పశువును వేరుచేసి, మిగతా పశువులకు దూరంగా పుంచడం ముఖ్యము. వ్యాధి సోకిన పశువు కోసం మిగతా పశువులకోసం పశువైద్యుల సహాయం. సలహా అత్యవసరము. మరణించిన పశువునుకూడా నిర్లక్ష్యముగా వదలిపేయక లోతైన గోతిలో పాతిపేసి నున్నచో పోయడమో లేదా పశువు శవాన్ని కాల్చివేయడమో తప్పక జరుపవలెను. లేకున్న ఈ వ్యాధి విజృంభించి, పరిసర ప్రాంతాలలోని పశువులను బలితీసుకొనుట సంభవించును.

ఆరోగ్యంగావున్న పశువులకు టీకాలు వేయించడం అవసరం. ఒకవేళ దరిదాపుల గ్రామాలలో ఈ వ్యాధివల్ల పశువులు మరణిస్తున్నాయని తెలిసినచో పశువైద్యులకు సూచించడం అవసరం

ఈ వ్యాధికి చికిత్స చేయడంకోసం పశువైద్యుని రాక తప్పనిసరి. ఆహారం గురించి, పశువును శుభ్రముగానుంచుటకోసం యజమాని కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. పశువుకు ఆహారంగా పల్చని గంజిని, రోజుకు రెండు లేక మూడుమార్లు 2-3సేర్లచొప్పున త్రాగించవలెను. కళ్ళను ముక్కుపేడినీటితో బోరిక్‌లోషన్‌తోకడగడం మంచిది. పశువు బలహీనంగా వుండడంవల్ల పేరే వ్యాధులు విజృంభించకుండా మందులిప్పించడము అవసరము.

ఈ వ్యాధి నరికట్టుటకు ప్రభుత్వమువారు ప్రత్యేకమైన శ్రద్ధతో, ఒక ప్రణాళికను రచించి వ్యాధి సోకుతున్న ప్రాంతాలు సర్వటించి పశువులకు టీకాలు వేయడానికి ఒక ప్రత్యేక సిబ్బందిని కేటాయించినది. అందువలన ఈ వ్యాధితో పశువులను నిముక్తిచేయుటకు ఈ ప్రణాళికలోని వారి సహాయాన్ని పొందడం మంచిది. టీకాలు వేసిన పశువులకు ఈ వ్యాధి సోకడం చాలా అరుదు. ఒకవేళ సోకినా అంత తీవ్రంగా పశువులను బాధించదు.

ఇంతటినష్టాన్ని కలిగించే పారుడు వ్యాధి నిర్మూలనకు, ప్రజల సహకారం ఎంతైనా అవసరం. వ్యాధి వ్యాపించడంతో పశువు శవాన్ని కాల్చడమో పూడ్చడమో, తప్పక పాటించవలసిన విషయం. మూత్రంలో, మలంలో, బయటపడే సూక్ష్మక్రిములు నరికట్టుటకు కూడా వ్యాధితో బాధపడిన జంతువు యొక్క నివసించే స్థలాన్ని శుభ్రపరచడం మందులతో కడగడంకూడా అవసరం.

పారుడు వ్యాధిని పారద్రోలుటకు పశుసంపదగల వారంతా తగు జాగ్రత్తలు తీసుకొని తమ పశువులకు టీకాలు వేయించుట చాలా ముఖ్యం, అప్పుడే మన దేశంలో ఈ వ్యాధి అంతరిస్తుంది మన పశువులకు ఈ వ్యాధినుండి విముక్తి లభిస్తుంది.

## శాంతియుత ప్రయోజనాలకే అణుశక్తి

న్యూఢిల్లీ, నవంబరు 6

శాంతియుత ప్రయోజనాల కోసం, అణుశక్తి ఉపయోగించాలన్న భారత నిర్ణయం, జాతీయ నిర్ణయమేనని అణ్వాయుధ వ్యాప్తి నిరోధక ఒప్పందంలోని నిబంధనల ప్రకారం అణ్వాయుధాలను తయారు చేయకూడదన్న అంతర్జాతీయ నిర్ణయంకాదని భారతఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుసేన్ నేడిక్కడన్నారు.

"అణుశక్తి విదేశాంగ విధానం" అన్న విషయంపై వారం రోజులపాటు జరిగే సదస్సును ఆయన ప్రారంభోత్సవం చేస్తూ అర్థిక, రాజకీయ, కీలక అంశాలను పరిశీలన ప్రాతిపదికపై యీ నిర్ణయం చేయబడిందని ఆయన అన్నారు.

ఈ సదస్సును, అంతర్జాతీయ వ్యవహారాల అధ్యయన, భారతీయ పాఠశాల నిర్వహించింది.

## కొంకణి ప్రజాకవి ఎన్నికకు పోటీ

పణజీమ్, నవంబరు 6

కొంకణి భాషా మండలి అధ్వర్యాన జనవరి14 న కొంకణి కవుల మహాసభలో కొంకణి ప్రజాకవిని ఎన్నికచేస్తారని ఈరోజు ప్రకటించారు.

ఈ మహాసభలో రాష్ట్రంలోని కొంకణి కవులందరు పాల్గొనవచ్చు. పోటీలకు అంశం ప్రేమిక సంబంధించిన పద్యరచన. ప్రవేశపత్రాన్ని తీసుకోవడానికి ఆఖరుతేది డిశంబరు 15.

న్యూఢిల్లీ, నవంబర్ 7

ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో రెండు రోజులపాటు పర్యటించిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యీ రోజు ఉదయం ఢిల్లీ తిరిగి చేరుకున్నారు.

## జాతిమతవిద్వేషాల్ని రెచ్చగొట్టేవారి అరెస్టుకై ఆదేశం సింహళంలో

కొలంబో, నవంబరు 7

జాతిమత విద్వేషాల్ని రెచ్చగొట్టేవారిని ఈరోజునుంచి బేరర్‌కోడ్ సవరణలప్రకారం ఎట్టి హెచ్చరిక లేకుండా అరెస్టు చెయ్యవలసిందిగా ఇనస్పెక్టరు జనరల్ శ్రీ జాన్ పోలీసు అధికారులకు ఆదేశించారు.

శనివారం ఇక్కడి జరిగిన సూపరెండెంటుల, సహాయ సూపరెండెంటుల ప్రత్యేక సమావేశంలో శ్రీ జాన్‌పై విషయాన్ని అధికారులకు తెలియజేశారు.

అధికారులు తమ కార్యాలయాలకు వెళ్ళినప్పటి నుంచి ఈ పట్టాన్ని అమలు పరచాలని ఆదేశించారు.

నవంబరు 4 న జరగవలసిన ఒక ప్రదర్శనను కూడా నిషేధించారు.

## బందరు ఆర్. టి. సి. రిటైనర్ల నిరశనదీక్ష

బందరు, నవంబరు 6

రిటైనర్ డ్రైవర్లను, కండక్టర్లను, క్యాజువల్ మెకానిక్‌సిబ్బందిని వెంటనే భాగం చేయాలనీ, పర్మినెంటువారికి యిచ్చినట్టు కుటుంబభత్యం, దుస్తులు, సెలవులు, రిటైనర్సుకు కూడా యివ్వాలనీ కోరుతూ బందరు డిపో ఆర్. టి. సి. ఎంప్లాయీస్ మ్యూనియస్ కార్మికులు అర్థాంబరు 31 వ తేదీనుంచి నవంబరు 2 తేదీ వరకు జట్టు జట్టుగా నిరాహారదీక్ష జరిపారు. కమ్యూనిస్టునాయకులు శ్రీ మోదుగుమూడి శ్రీహరిరావు పట్టణకార్మిక నాయకులు శ్రీ జి. వి. సుబ్బరాయశాస్త్రి శ్రీ బి.రంగనాథ శ్రీయిబ్బారి వెంకట నారాయణ శ్రీసుకర్లాభాద కోటేశ్వరరావు, శ్రీ సుబ్బారావు, వచ్చిన వారిని పలకరించినారు.

## వ్యవసాయ వస్తువుల ధరలు

విజయవాడ, నవంబరు 8

విజయవాడ రీజియన్ అసిస్టెంటు మార్కెటింగ్ డైరెక్టరు అర్థాంబరు 7 వ తేదీ నాడు అందజేసిన వుత్పత్తిదారులనుండికొనుగోలు చేయు బోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌనులు.)

| | | |
|---|---|---|
| ధాన్యం | 75 కి. | 100 కి. |
| నంబర్లు : విజయవాడ | రు. 35-25 | 47-00 |
| " కాకినాడ | 35-25 | 47-00 |
| " చిత్తూరు | — | — |
| అక్కుళ్ళు: విజయవాడ | 27-25 | 37-00 |
| " తాడేపల్లిగూడెం | 27-25 | 39-00 |
| " కాకినాడ | 27-25 | 37-00 |
| " ఆముదాల వలస | — | — |
| సన్న కృష్ణకాటుకలు : తాడేపల్లిగూడెం | 32-25 | 43-00 |
| సన్నాలు : ఆముదాలవలస | — | — |
| మొలకొలుపులు · నెల్లూరు | 35-25 | 47-00 |
| మిల్లు బియ్యం | 100 కి | |
| నంబర్లు : విజయవాడ | 78-02 | |
| " కాకినాడ | 67-02 | |
| అక్కుళ్ళు : విజయవాడ | 63-45 | |
| " తాడేపల్లి గూడెం | 63-45 | |
| " కాకినాడ | 63-45 | |
| " ఆముదాల వలస | — | — |
| సన్న కృష్ణకాటుకలు : తాడేపల్లి గూడెం : | 69-73 | |
| నంబర్లు : చిత్తూరు | — | — |
| సన్నాలు : ఆముదాలవలస | — | — |
| మొలకొలుపులు : నెల్లూరు | 76-02 | |

వేరుశనగ

| | | |
|---|---|---|
| కాయలు విజయవాడ | 121-73 | |
| " నంద్యాల | — | — |
| " ఆదోని | 123-00 | |
| " విజయనగరం | 100-00 | |
| పప్పు విజయవాడ | 193-75 | |
| " నంద్యాల | — | — |
| " ఆదోని | 175-00 | |
| " విజయనగరం | 168-66 | |
| నూనె విజయవాడ | 371-00 | |
| " నంద్యాల | — | — |
| " ఆదోని | 354-00 | |
| " విజయనగరం | 340-00 | |

అపరాలు

| | | |
|---|---|---|
| పాతవి | కొత్తవి | |
| కందులు : విజయవాడ | 80-00 | |
| " గుంటూరు | 86-00 | |
| " ఆముదాలవలస | — | — |
| మినుములు : విజయవాడ | 136-00 | |
| " గుంటూరు | 140-00 | |
| " ఆముదాలవలస | 125-00 | |
| పెసలు విజయవాడ | 111-00 | |
| " గుంటూరు | 103-00 | |
| " ఆముదాలవలస | — | |
| శనగలు : విజయవాడ | 180-00 | |

జొన్నలు

| | | |
|---|---|---|
| అనంతపురం · తెల్లవి | 61-21 | |
| నంద్యాల పచ్చవి | — | — |
| బెల్లం | | |
| తాడేపల్లిగూడెంలో మొదటిరకం | 95-00 | |
| " మూడవరకం | 71-50 | |
| హిందుపురంలో మొదటిరకం | 120-00 | |
| " మూడవరకం | 100-00 | |
| చిత్తూరు మొదటి రకం | 100-00 | |
| " మూడవరకం | 73-00 | |
| అనకాపల్లిలో మొదటి రకం | 88 50 | |
| " మూడవరకం | 82-50 | |
| జీడిపప్పు | | |
| వేటపాలెం అమెరికన్ రకం | 1236-36 | |
| " దేశవాళి | 1045-45 | |
| " బద్దలు | 936-36 | |
| " ముక్కలు | 780-90 | |
| మిర్చి | | |
| జి. 2, ఒకటవరకం గుంటూరు | 600-00 | |
| జి. రెండు రకం " | 570-00 | |
| జి. వ2 రకం 2. వర్క | — | — |
| నెయ్యి | | |
| | పల్నాడు | దేశవాళి |
| గుంటూరులో | 805-00 | 815-00 |

కొబ్బరికాయలు

| (వెయ్యింటికి ధరలు) | కొత్తవి : | పాతవి |
|---|---|---|
| విజయవా. : | 320-00 | 375-00 |
| రాజమండ్రి : | 335-00 | 400-00 |
| వాలకొల్లు : | 270-00 | 365-00 |

పసుపు

| | | |
|---|---|---|
| దుగ్గిరాలలో : | కొమ్ములు | 115-00 |
| " | కాస్పూరు | 122-00 |
| " | దుంపలు | 98-25 |

# చంద్రమండల సమాచారం

చంద్రమండల పరిశోధన నిమిత్తం సోవియట్ యూనియన్ ఎగురవేసిన లూనా-9, లూనా-10, లూనా-11, ఆర్బిటో మేటిక్ రోదసీ పరిశోధక నౌకలు అందజేసిన సమాచారాన్ని ఈ వ్యాసం వివరిస్తుంది.

గత సంవత్సరం సోవియట్ యూనియన్ చే ఎగురవేయబడి చంద్రమండలంపై సురక్షితంగా దిగిన లూనా-9, చంద్రమండలము చుట్టూ విజయవంతంగా తిరిగిన లూనా-10, లూనా-11 ఆర్బిటో మేటిక్ రోదసీ పరిశోధక నౌ

# కామరాజ్ తదితర కాంగ్రెసు నాయకుల దిష్టిబొమ్మల దహనం

## నెల్లూరు విద్యార్థుల ప్రదర్శనలు

నెల్లూరు, నవంబరు 7

కామరాజ్, ఇందిరాగాంధి, బ్రహ్మానందరెడ్డి తదితర ఆంధ్ర మంత్రులు, అమృతరావుగారల దిష్టిబొమ్మలను నేడిక్కడ నెల్లూరు విద్యార్థులు పెద్ద ప్రదర్శన అనంతరం దహనం చేశారు.

దహనం చెయ్యటానికి ముందు ఆ బొమ్మలను చెప్పులతో కొట్టి సత్కరించారు. వేయి మందికి పైగా విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. వారందరూ నల్ల బ్యాడ్జీలు ధరించారు.

"ఆంధ్ర ముఖ్యమంత్రి అంధ్రులను మోసగించాడు" అన్న నినాదంగల స్లోగన్లను కూడా వారు చేబూనారు.

### తిరుపతిలో సమ్మె కొనసాగింపు

తిరుపతి కాలేజీ విద్యార్థుల సమ్మె కొనసాగుతున్నది.

వెంటనే రాజీనామాలియివ్వాలని డిమాండ్ చేస్తూ తిరుపతి విద్యార్థులు నేడు శరవరంపరగా కేంద్రంలోని ఆంధ్ర మంత్రులకు, రాష్ట్రమంత్రులకు టెలిగ్రామ్స్ పంపిస్తున్నారు.

'పదవులు వదలి' ప్రజల పక్షాన చేరి, ఉక్కు కర్మాగారంకోసం ఆందోళన చేయండి అని ఆ టెలిగ్రామ్స్‌లో కోరారు.

### కర్నూలు వైద్యకళాశాల విద్యార్థుల నిరాహారదీక్ష

కర్నూలు వైద్యకళాశాల విద్యార్థులు నేడు 24 గంటల సామూహిక నిరాహారదీక్ష జరిపారు.

# భీమవరం విద్యార్థుల సంకల్పం

## కలెక్టరు విచ్ఛిన్న ప్రయత్నాలు నిష్ఫలం

'విశాలాంధ్ర విలేకరి')

భీమవరం, నవంబరు 7

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకై ఆందోళన చేస్తున్న భీమవరం విద్యార్థుల ఉద్యమాన్ని దెబ్బతీయడానికి జిల్లా కలెక్టరు నేడు సామదానభేదదండాలతో ప్రాయాలన్నింటినీ ప్రయోగించి విఫలుడయ్యాడు.

జిల్లా కలెక్టరు నేడు తాలూకా ఆఫీసులో మునిసిపల్ వైస్‌చైర్మన్, వైస్‌చైర్మన్, వాణిజ్య మండలి అధ్యక్షులు, కొందరు పురప్రముఖులు విద్యార్థి నాయకులు, పత్రికా విలేకరులు మున్నగు వారిని సమావేశపర్చారు. ఆ సమావేశంలో కలెక్టరు కొంతసేపు విద్యార్థులను బుజ్జగిస్తూ ప్రసంగించారు. అటు తరువాత రాష్ట్ర మంతటా విద్యార్థి ఆందోళనోద్యమం జనజీవితాలను వల్లిస్తూ, విద్యార్థులను నిరుత్సాహపర్చజూశారు. విద్యార్థులు తమఆందోళనను విరమించకపోతే, పోలీసులు తీవ్ర చర్యలు తీసుకోవలసి వస్తుందని చివరకు కలెక్టరు బెదిరించారు.

ఆ సమావేశానికి హాజరైన పెద్దమనుషులు కూడా విద్యార్థులు తమ ఆందోళనను వెంటనే విరమించాలని హితోపదేశం చేశారు.

అన్నీ పిన్న పిమ్మట విద్యార్థులు తమ నిశ్చయాన్ని ఆ సమావేశంలో స్పష్టంగా ప్రకటించారు. విశాఖపట్నం విద్యార్థి కార్యాచరణ సంఘం యిచ్చే పిలుపుకోసం తాము వేచివున్నామని, నాలుగుకోట్ల ఆంధ్రుల గౌరవాన్ని కాపాడడానికి తాము న్యాయసమ్మతమైన, శాంతియుతమైన ఆందోళనోద్యమాన్ని సాగిస్తామని విద్యార్థులు వక్కాణించారు.

చుట్టుప్రక్కల పట్టణాలలోని విద్యార్థి కార్యాచరణ సంఘాలతో భీమవరం విద్యార్థి నాయకులు యిప్పుడు సమాలోచనలు సాగిస్తున్నారు. భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుకొంటున్నారు.

భువనేశ్వర్, నవంబరు 7

రాష్ట్రమంతటా త్రాగేనీ నిమిత్తమైతం కరువు నీర్నడిందని, వర్షాభావానికి గురైన ప్రాంతాల్లో బాధితులత్యంత దారుణ్యక్రమాన్ని అత్యవసరంగా ప్రభుత్వం చేపట్టవలసున్నదని, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ సదాశివ త్రిపాఠీ నేడిక్కడ చెప్పారు.

## మద్దుం దీక్ష విరమణ

(1 వ పేజీ తరువాయి)

లని జరిగిన ఉద్యమాలు విజయవంతంగా నిర్వహింపబడ్డాయని డా॥ గౌడ్ చెప్పాడు.

నియ్యం ధర తగ్గించాలని కోరుతూ మద్దుం మొహియుద్దీన్, పట్టణ బ్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ అమరాలోకరావు ముఖ్యమంత్రిని కలుసుకొని శ్రీ మద్దుం నిరాహారదీక్ష నల్పుటకు నోటీసులు యిచ్చినప్పుడు ముఖ్యమంత్రి తన మొండివైఖరిని ప్రదర్శించారని చెప్పాడు.

యూనస్ సలీం, అబిద్ అలీఖాన్, మనోహరరావు సాన్సెనా, మీర్ అక్బర్ అలీఖాన్‌లు ముఖ్యమంత్రిని కలుసుకొని, ధరలను తగ్గించటానికి వున్న అవకాశాలను వివరించారు. ఈ చర్చలలో ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి కూడా పాల్గొన్నాడు.

ఆహార కార్పొరేషన్ చేస్తున్నట్లు ధాన్యం మిల్లులవద్దనుండి కాకుండా నేరుగా రైతు వద్దనుంచే కొన్న పక్షంలో ధాన్యం ధర తప్పనిసరిగా తగ్గుతుందని, ఆ తగ్గింపు దాదాపు 3 కోట్ల 50 లక్షలు వుంటుందని ఎవరించారు. కేరళ తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్న ధాన్యం సరఫరాను ఆహార కార్పొరేషన్‌కు వదలిపెట్టి, రేషను ప్రాంతాలైన విశాఖపట్నం, జంటనగరాలు తదితర ప్రాంతాలకు పౌర సరఫరా శాఖవారు బాధ్యత వహించాలని తెలియజేశారు.

నియ్యం ధర తగ్గించటానికి వున్న అవకాశాలను పరిశీలించిన మీదట ముఖ్యమంత్రి వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. 'నేను ఈ సమస్యపై ధరల ఆహార కార్పొరేషన్‌తోను, రాష్ట్ర ఆర్థికాలతోను చర్చిస్తాను, అప్పుడు నేను ప్రజాప్రతినిధులతో కూడా చర్చిస్తాను. ధరలు తగ్గించటానికి అవకాశమున్నట్లయితే అట్టి చర్య తీసుకోవటానికి నేనెంతో సంతోషిస్తాను' అని ముఖ్యమంత్రి లిఖితపూర్వక హామీతో విశదపర్చారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీపై మేము శ్రీ మద్దుం మొహిద్దీన్ యొక్క నిరాహార దీక్షను విరమిస్తున్నామని శ్రీ రాజబహదూర్ గౌడ్ తెలియజార్చాడు.

శ్రీ గౌడ్ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వివరించుతూ ముఖ్యమంత్రి తిరిగి ప్రజాప్రతినిధులతో సంప్రతింపులు జరుపుతానన్నాడని, ఈ ప్రతినిధులు ధరలను తగ్గించడానికి నిర్ణాయకమైన పాత్ర వహిస్తారని అన్నాడు.

మేము మద్దుం దీక్షను విరమించటానికి అంగీకరించినప్పుడు ధరల తగ్గింపుకై జరుగుతున్న ఆందోళన పోరాటాలు ఆగిపోతాయని ఎట్టి హామీ ఇవ్వలేదని శ్రీ గౌడ్ అన్నాడు.

తరువాత యస్. యస్. సి. నాయకులు శ్రీ బద్రి విఠల్‌పట్టి, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. కృష్ణారావు. మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు సాందమూర్తి, నిమాజ్ పత్రిక ప్రధాన సంపాదకుడు శ్రీ అబిద్ అలీఖాన్‌లు ప్రసంగించారు.

శ్రీ మద్దుం 10పౌనుల బరువుకోల్పోయి నీరసంగావున్నాడు. అయినప్పటికి ఆయన సంతోషంగా వున్నాడు. ఆయన్ని ఆహ్వానించటానికి వచ్చిన స్నేహితులు, యితరులు శ్రీ మద్దుంను పూలమాలలతో ముంచెత్తారు.

# బందరులో విద్యార్థి సమ్మె కొనసాగింపు

(విశాలాంధ్ర విలేకరి)

బందరు, నవంబరు 7

విద్యార్థి కార్యాచరణ సంఘ నాయకత్వాన నేషనల్ కాలేజీ, హైస్కూలు విద్యార్థులు 1500 మంది అల్టిమేటం 31 వ తేదీ నుంచి సాగిస్తున్న సమ్మెను ఇక ముందు కూడా కొనసాగించాలని నేడు నిర్ణయించారు.

హిందూ కాలేజీ విద్యార్థులు కూడా సమ్మెలో పాల్గొన్నారు. విద్యార్థులంతా శాంతియుతంగా సమ్మె చేస్తున్నారు.

పట్టణంలో 144 వ సెక్షన్ జారీచేశారు. పోలీసులు, హోమ్‌గార్డులు పట్టణమంతా హడావిడిగా తిరుగుతున్నారు. (పి. వి.)

1972 నాటికల్లా చైనా సుదూరంవెళ్ళే మిస్సైలును తయారు చేయగలిగే సంభవమని భావిస్తున్నారు.

# ఢిల్లీలో కర్ఫ్యూ

## గోవధ వ్యతిరేక ప్రదర్శన ఫలితం

న్యూఢిల్లీ, నవంబరు 8

జనసంఘ్ ప్రదర్శన సందర్భంగా, నేడిక్కడ జరిగిన ఘటనం దృష్ట్యా రాజధాని నగరంలో 48 గంటలపాటు అదికారులు కర్ఫ్యూ విధించారు. (ఈ వార్తనిప్పుత్తంగా అందనమేరకు నిన్నయిచ్చాం. సం॥)

జనసంఘ్ ప్రదర్శన సందర్భంగా నేడిక్కడ జరిగిన ఘటనలపై హోంమంత్రి శ్రీ నందా లోకసభలో ఒక ప్రకటన చేశారు.

పార్లమెంటు భవనం వద్దవ్యతిరేక దర్శనం ఆకస్మికంగా తాండ్ర నృశంసమైన దర్శనం గైకొంటున్నదని ఆయన అన్నారు.

ప్రదర్శనలు ప్రభుత్వ ప్రైవేటు ఆస్తిపాస్తులకు తీవ్రనష్టం కల్గించారని ఆయన చెప్పారు.

ఈ నాటి ఘటనలపై న్యాయవిచారణ జరగాలని ప్రతిపక్షసభ్యులు డిమాండ్ చేసిన ప్రతి సందర్భంలోనూ, అవసరం లేదు అంటూ కేకలు వేయటం ప్రారంభించారు.

హోంమంత్రి చేసిన ప్రకటనపై కాంగ్రెస్ సభ్యులు కూడా అసంతృప్తిని వ్యక్తంచేశారు. పార్లమెంటు భవనం వద్ద ముందు జాగ్రత్తలు తీసుకుంటే చాలదని నగర పంతటా తగు జాగ్రత్తలు గైకొనాలని శ్రీమతి సుచేతా కృపలాని అన్నారు.

ఇలాంటి ప్రమాదం వున్నదని ముందుగా హెచ్చరించినందు జాగ్రత్తలు గైకొనాల్సిన శ్రీమతి సుచేతా కృపలాని అన్నారు.

ఇలాంటి ప్రమాదం వున్నదని ముందుగా హెచ్చరించినందు జాగ్రత్తలు గైకొనాల్సిన శ్రీమతి సుచేతా కృపలాని అన్నారు.

హోంమంత్రి చేసిన ప్రకటనపై కాంగ్రెస్ సభ్యులు కూడా అసంతృప్తిని వ్యక్తంచేశారు. పార్లమెంటు భవనం వద్ద ముందు జాగ్రత్తలు తీసుకుంటే చాలదని నగర పంతటా తగు జాగ్రత్తలు గైకొనాలని

## ఆసియా వాలీబాల్ పోటీలకు భారత్

హైద్రాబాదు, నవంబరు 7

డిసెంబరులో బాంగ్‌కాక్‌లో జరుగనున్న ఆసియా వాలీబాల్ పోటీల్లో పాల్గొంటున్న భారత జట్టుకు, ఆంధ్రరుచెందిన టి. గోపాల్ కెప్టెనుగా వుంటారని ఈ రోజు ప్రకటించారు. ఈ రోజు 15 వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌పోటీలుముగిసిన సందర్భంలో అఖిలభారత వాలీబాల్ సమాఖ్య కార్యదర్శి ఈ ప్రకటన చేశారు.

ఆ జట్టులోని సభ్యులు టి. గోపాల్ (కెప్టెన్) రైజ్ అహమ్మద్ (ఆంధ్ర). ఎస్. ఆర్. యాదవ్,(ఆంధ్రా సి.)మున్నాలాల్ (సర్వీసెస్) అశ్వద్ధయ్య (మైసూరు) మహమ్మద్ హంసరాజి (రైల్వేస్) నిహతిర్‌సింగ్, కర్నల్ సింగ్ (పంజాబ్, చంద్రవీర్‌సింగ్, త్రిపాఠీ, (ఉత్తరప్రదేశ్) స్టాండ్ బైస అనముల్లా హుస్సేన్, (ఆంధ్ర) క్యామ్ సుందర్‌రావు, బల్‌వంత్ సింగ్ బాల్ (సర్వీసెస్). మాధవ్ (మధ్యప్రదేశ్).

## దక్షిణమండల వాలీబాల్ పోటీలలో మద్రాసువిజయం

చిదంబరం, నవంబరు 7

పురుషుల దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీలలో మద్రాసు జట్టు 15-10, 15-13 స్కోరుతో కేరళ జట్టును ఓడించింది.

అఖిల భారత పైన్సు బొరంగాబాద్‌లోని మరట్వాడా యూనివర్శిటీ గ్రౌండ్సులో దక్షిణ, పశ్చిమ, ఉత్తర, తూర్పు మండలాల విజేతల మధ్య జరుగనున్నవి.

స్వీడన్ దేశానికి చెందిన విమాన చోదకునిపై బక్య అరబ్ రిపబ్లిక్‌లో గూఢచారి చర్యలు జరిపినట్లు ఆరోపించబడింది.

## బాస్కెట్ బాల్ పోటీలు

### ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు ఎన్నికకు ఏర్పాట్లు

అనంతపురం, అక్టోబరు 3

హైద్రాబాద్‌లో నవంబరు 3వ వారంలో జరుగనున్న అంతర్ విశ్వ విద్యాలయ బాస్కెట్ బాల్ పోటీలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు ఎన్నిక నవంబరు 10, 11, 12, తేదీలలో అనంతపురంలో జరుగుతుంది.

అటగాండ్రు ప్రిన్సిపాల్ నంతకం చేసిన సర్టిఫికేట్లతో నవంబరు 10 సాయంత్రం 3 గంటలకు ఆర్గనైజింగ్ సెక్రటరీవద్దహాజరు కావాలి. అనంతపురంలో వీరికి ఒక సత్రం ఏర్పాటుచేస్తారు. ఇతర ఖర్చులన్నీ అటగాండ్రు భరించవలసివుంటుంది.

ఎన్నికయిన అటగాండ్రు శిక్షణకై ఒక వారం రోజులపాటు అనంతపురంలో వుండేందుకు సిద్ధమై రావాలి.

## 14 వ ప్రపంచ పోటీలలో హంగరీ విజయం

పెల్‌బోర్న్, నవంబరు 7

ఇక్కడ జరుగుచున్న 14 వ ప్రపంచ మోటరస్ పెన్‌టి అథలాన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో హంగరీ, సోవియట్ యూనియన్ నుండి 410 పాయింట్లు సంపాదించింది. హంగరీకి చెందిన ఆండ్రాస్‌బెర్‌తో 1965 ప్రపంచ ఛాంపియన్‌గా ఎన్నికయ్యారు.

## శాసనాలకు బద్ధులు కండి! యువతరానికి రాష్ట్రపతి హితవు

న్యూఢిల్లీ, నవంబరు 8

దేశంలో సుస్థిరత వుండాలంటే, యువతరంవారు దేశ శాసనాలకు బద్ధులుగావ్యవహరించాలి అని రాష్ట్రపతి రాధాకృష్ణ నిన్న యిక్కడ వెయ్యిమంది బాలభటులు హాజరైన ఒక సమావేశంలో ఉద్బోధించారు.

అయితే బాధ్యతారహిత ప్రవర్తనకు కేవలం యువతీ యువకుల్ని నిందించి ప్రయోజనం లేదు. బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నది, ఉత్సాహోద్వేగాలతో పురికలు వేసే యువతరం ఒక్కటే కాదు. పెద్దలు గూడా అలానే చేస్తున్నారు అని ఆయన అన్నారు.

దేశం సుస్థిరతకు భంగం కరించే వర్యలను ప్రభుత్వం సహించి పూరుకోవడం కుదరదు అని ఆయన అన్నారు.


## ప్రకటన

1-11-1966 ఉదయం 9 గంటలకు నా కుమారుడు దాయాపు, రాబిన్‌హుడ్ బ్లాక్ ప్రేమ్ నెం. 55250 G. గలది, ఫుల్ గేర్ కేస్, బ్లాక్ బ్రూక్ సీటుపైన గ్రీన్ కలరు కలిగిన సైకిల్‌ను అశోకనగర్‌లో శ్రీమాన్ శ్రీ రాఘవేంద్రమూర్తిగారి కాంపౌండులో పెట్టి, ఇంట్లో మాట్లాడి తిరిగి వచ్చి చూచేసరికి సైకిల్ లేదు. పై గుర్తులు గల సైకిల్ కనపడినట్లయితే యీ దిగువ అడ్రసుకు తెలియచేయ గోరుతాను.

వంకినేని సత్యనారాయణ,
C/o. పట్టణ కమ్యూనిస్టు సమితి ఆఫీసు,
కెనాల్ రోడు, ఏలూరు,



## టెండరు నోటీసు

గుంటూరు తాలూకా తుళ్ళూరు గ్రామ పంచాయితీ యేరియాలోని యీ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు 15-11-66 వ తేదీ సాయంత్రము 4 గంటల వరకూ పంచాయతీ కార్యాలయములో కార్యనిర్వహణాధికారిచే తీసికొనబడును. పనులు టెండర్లు అదే రోజు సాయంత్రము 4.30 గంటలకు టెండరుదారుల సమక్షములో తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

| నెం. | పని పేరు | ఎస్టిమేటు | డిపాజిట్ | పని పూర్తి చేయు కాలము |
|---|---|---|---|---|
| 1. | పంచాయతీ ఆఫీసు బిల్డింగు కట్టుట | రు. 5000/- | రు. 250/- | 2 మాసములు |
| 2. | కసాయి శాల షెడ్డు కట్టుట | రు. 600/- | రు. 30/- | ,, |
| 3. | పార్కుకు దిమ్మలుకట్టి ఇనుపగేటు అమర్చుట. | రు. 350/- | రు. 20/- | ,, |

(సం.) ఎ. వి. సుబ్బారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామ పంచాయితీ, తుళ్ళూరు.



ANDHRA UNIVERSITY

NOTIFICATION

The following Examinations to be held in March 1967 will commence on the dates mentioned against them. Candidates who have applied for these Examinations should proceed to the respective Centres which they have selected, three days before the commencement of the Examinations and obtain their Halltickets in person from the Chief Superintendent of the Centre concerned producing proper Identification Certificates.

| | |
|---|---|
| Matriculation, Oriental Titles | 10—3—1967 |
| B. A., B. Sc., B. Com. B. Sc. (Home Science) (New Regulations & R. R. III Year) 'TNS' | 13—3—1967 |
| Pre-University | 20—3—1967 |

* Examinations at the end of I & II years will follow the III Year Examination.

(By Order)

University Office, WALTAIR

P. V. V. SESHAGIRI, Registrar.


## తాష్కెంట్ ప్రకటన సూత్రాలకు భారత పాక్‌ల అంకితం

### సోవియట్ ఆశాభావం

మాస్కో, నవంబరు 6

భారత - పాకిస్తాన్ దేశాలు రెండూ తాష్కెంట్ ఒప్పందం సూత్రాలకు కట్టుబడి వుండగలవని సోవియట్ యూనియన్ నేడు ఆశాభావాన్ని వ్యక్తంచేసింది. అక్టోబరు విప్లవ 41 వ వార్షికోత్సవం సందర్భంగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్. ఎ. పెస్టి నేడు క్రెమ్లిన్ భవనంలో ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

## కచ్ వివాదానికి సంబంధించిన ప్రభుత్వ పత్రాలు భద్రంగానే వున్నవని స్వరణ్‌సింగ్

న్యూఢిల్లీ, నవంబరు 7

కచ్ వివాదానికి సంబంధించిన భారత ప్రభుత్వ పత్రాలు కొన్ని గల్లంతైనట్లు ప్రచారమైన వార్త నిరాధారమని విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ యీ రోజు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

## రామేశ్వరి నెహ్రూ అస్తమయం

న్యూఢిల్లీ, నవంబర్ 8

సుప్రసిద్ధ సంఘసేవకురాలు, ఆల్ ఇండియా సంఘీభావ ఉద్యమ ప్రముఖురాలు, లెనిన్ శాంతి బహుమతి గ్రహీత అయిన శ్రీమతి రామేశ్వరినెహ్రూ ఈ రోజు తెల్లవారుఝామున కాలధర్మం చెందారు. ఆమెకయిదు 80 సంవత్సరాలు.

కొద్దిరోజులక్రితమే ఆమెకు పక్షవాతం సోకింది. మూడు వారాలుగా వెల్లింగ్‌టన్ ఆసుపత్రిలో వున్నారు.

ఆమె బాలకార్మికుల హరిజనోద్యమంలో పనిచేస్తున్నారు. 1955 లో ఆమెకు ప్రభుత్వం పద్మభూషణ బిరుదు ప్రదానం చేసింది. 1961 లో లెనిన్ అంతర్జాతీయ శాంతి బహుమతికూడా ఆమెకు లభించింది.

# ఉత్తర వియత్నాంకు సోవియట్ సహాయం

## అధ్యక్షులు హోచిమిన్ కృతజ్ఞత

మాస్కో, నవంబరు 7

వియత్నాం ప్రజానీకానికి సోవియట్ యూనియన్ అందజేస్తున్న 'అపారమైన సహాయాన్ని' ప్రశంసిస్తూ ఉత్తర వియత్నాం అధ్యక్షులు హోచిమిన్ కృతజ్ఞతను తెలిపారు.

అక్టోబరు విప్లవం 41 వ వార్షికోత్సవ సందర్భంగా ఉత్తర వియత్నాం అధ్యక్షులు హోచిమిన్ సోవియట్ నాయకత్వానికి ఒక తంతిని పంపుతూ పైవిధంగా పేర్కొన్నారు.

"సోవియట్ యూనియన్ అందిస్తున్న అపారమైన సహాయం హృదయపూర్వకమైన తోడ్పాటుతో వియత్నాం ప్రజానీకం సర్వదా ప్రయోజనం పొందుతున్నాడు" అని ఆ తంతిలో ఆయన పేర్కొన్నారు.

## పి. యల్. 480 ఆహార దిగుమతులు తగ్గే సూచన

### రాజ్యసభలో సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 8

పి. యల్, 480 క్రింద మనదేశానికి, యీనంతవత్సరం అమెరికానుండి గతనంవత్సరంకంటే చాలాతక్కువ ఆహారధాన్యాలే దిగుమతి కావచ్చునని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న రాజ్యసభలో శ్రీ భువేష్‌గుప్తా ప్రశ్నకు జవాబు యిచ్చారు.

## బెంగాల్‌కు ఒరిస్సా బియ్యం

భువనేశ్వర్, నవంబర్ 7

వచ్చిన బెంగాల్‌కు హటాహటిగా పదివేల టన్నులబియ్యం పంపవలసిందని కేంద్ర ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం ఒరిస్సా ముఖ్యమంత్రికి యీ రోజు తంతి యిచ్చారు.

## ఇటలీలో 10 లక్షల మందికి తిండిలేని స్థితి

### వరదల ఫలితంగా

రోమ్, నవంబరు 7

ఇటలీలో ఇటీవల సంభవించిన దారుణమైన వరదల ఫలితంగా 122 మంది మరణించగా నేడు సుమారు 10 లక్షల మందికి తిండిలేని పరిస్థితి ఏర్పడింది. సుమారు 7 లక్షలమంది నిరాశ్రయులయ్యారు.

## విద్యార్థి సమస్యల పరిశీలనకు సలహాసంఘం

### శ్రీ డి. ఎన్. రెడ్డిచే నియామకం

హైద్రాబాద్, నవంబరు 7

విద్యా కమిషన్ ప్రాతిపదికపై, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చేసిన సిఫార్సులనుసరించి విశ్వవిద్యాలయ కళాశాలల డీన్స్ ప్రిన్సిపాల్సు, విద్యార్థి ప్రతినిధులతో ఒక సలహా సంఘాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయవైస్ - ఛాన్సలర్ శ్రీ డి. యస్. రెడ్డి నేడు నియమించారు.

ఈ కమిటీ వివిధ రంగాలలోని విద్యార్థుల యొక్క సమస్యలను, వారికి కావలసిన హాస్టలు వసతులు, ఆరోగ్య సౌకర్యములు తదితర సౌకర్యములను పరిశీలించి పరిష్కరించడానికి కృషి చేస్తుంది.

విద్యార్థులకు మంచి సౌకర్యములు కలుగజేయుటకు సిఫార్సులు చేస్తుందని తలస్తున్నారు.

## కాళిదాస్ నాగ్ మృతి

### ప్రసిద్ధ చరిత్రకారుడు

కలకత్తా, నవంబర్ 8

సుప్రసిద్ధ విద్యావేత్త, చరిత్రకారుడు అయిన డాక్టర్ కాళిదాస్ నాగ్ నేడిక్కడ 74 వ ఏట మృతిచెందారు.

శ్రీ నాగ్ కలకత్తా విశ్వవిద్యాలయం నుండి 1915 లో ఎం. ఎ. డిగ్రీ పుచ్చుకున్నారు. విదేశాల్లోనూ కొంతకాలం విద్యాభ్యాసం చేశారు.

సింహళంలోనూ, కలకత్తా విశ్వవిద్యాలయంలోనూ చరిత్ర అధ్యాపకుడుగా పని చేశారు.

ఆయన రోమారోలాతో కలిసి మహాత్మా గాంధి, శ్రీ రామకృష్ణ స్వామి, వివేకానంద జీవితచరిత్రలు రచించారు.

శ్రీ నాగ్ కొంతకాలం రాజ్యసభలో నామినేటెడ్ సభ్యులుగా వున్నారు.

## అఖిల భారత ప్రభుత్వోద్యోగుల నిరసన సమ్మె

త్రిచూర్, నవంబరు 8

తమ న్యాయమైన కోర్కెలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వచ్చే నెల మధ్య భాగంలో ఒక రోజు నిరసన సమ్మెను జరపటానికి అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య నిర్ణయించింది.

ఇటీవలతిరువనంతపురంలో జరిగిన సమావేశంలో సమాఖ్య ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. శ్రీరాములు గత రాత్రి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఈ విషయాన్ని వెల్లడించారు. దేశంలోని ప్రభుత్వోద్యోగులందరు ఈ సమ్మెలో పాల్గొనాలని కోరారు.

దేశం మొత్తంగా ఒకే విధమైన జీతాల విధానం అమలు జరపాలని, రాష్ట్ర, కేంద్ర ఉద్యోగుల మధ్య వున్న ఈ తేడాలను తొలగించాలని ఆయన కోరారు.

## సరిహద్దులో పాక్ సైన్యం హెచ్చింపు

### ప్రభుత్వానికి తెలుసునని రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 8

గత సంవత్సరం పర్షణ అనంతరం భారత సరిహద్దులో పాకిస్తాన్ తన సైన్యాన్ని గణనీయంగా పెంచిందని రక్షణ ఉత్పత్తుల శాఖ మంత్రి శ్రీ ఛావన్ యీ రోజు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఈ పరిస్థితిని భారత ప్రభుత్వం గమనిస్తూనే వుందనీ, మనమూ తగు జాగ్రత్తల్లోనే వున్నామని ఆయన చెప్పారు.

విద్యార్థి సమస్యల పరిశీలనకోసం ఉస్మానియా వైస్‌ఛాన్సలర్ శ్రీ డి. యస్. రెడ్డి ఒక సలహా సంఘం నియమించారు.

* * * *

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, హైద్రాబాద్. హౌసింగ్‌బోర్డు చట్టంలోని 40-బి నిబంధనను కొట్టివేసింది.

## ముఖ్యమంత్రితో ఉస్మానియా విద్యార్థుల సంప్రతింపులు

హైద్రాబాద్, నవంబరు 7

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉస్మానియా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అంగీకరించనందుకు ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. క్రిష్ణ ముఖ్యమంత్రికి అభినందనలు పంపినట్లు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

వారి సమస్యల పరిష్కారానికి అంగీకరించిన పిదప వారు సమ్మెను విరమించినట్లు కూడా తెలియజేశారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికై ప్రముఖ్యత విద్యార్థి ఉపాధ్యాయుల, విద్యామంత్రివర్గంతోను, యితర విద్యావేత్తలతోను ఒక సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయుటకు అంగీకరించింది. కొఠారికమిషన్ సిఫార్సుల ప్రకారం ఉన్నతవిద్యా ప్రమాణాల్ని పెంచటానికి, విద్యార్థులకు మంచి సదుపాయములు కలుగజేయుటకు అంగీకరించింది.

జంటనగరాలలో సాయంత్ర కళాశాలల విద్యార్థులకు బస్సు సదుపాయములను పెంపుచేయుటకు కూడా అంగీకరించారు. పట్టణములో విద్యాభ్యాసం చేస్తున్న ఇతర జిల్లా విద్యార్థులకు రేషను కార్డులు ఇచ్చుటకు అంగీకరించారు.

సమ్మె సందర్భంలో విద్యార్థులపై పెట్టబడిన కేసులను అవసరమైన వాటిని రద్దు పరచుటకు అంగీకరించారు. దీనికి ఒక ప్రత్యేక అప్లికేషను ఇవ్వమని ముఖ్యమంత్రి కోరారు.

నిజాంలో ఉస్మా ఫ్యాక్టరీని నిర్మించడానికి తన సాయశక్తుల ప్రయత్నిస్తానని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వం విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తికేగాక దాని గౌరవాన్ని సైతం కాపాడడానికి ప్రయత్నిస్తుందని, ప్రభుత్వం యూనివర్శిటీ వ్యవహారాల్లో జోక్యం కలుగజేసుకోదని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చల్లో పాల్గొన్న విద్యార్థి ప్రతినిధులకు తెలియజేశారు.

బార్‌కౌన్సిల్ పరీక్షలకు సంబంధించినంత వరకు ప్రభుత్వం వారి న్యాయమైన కోర్కెలను బలపర్చేటట్లు కూడా వారు రాష్ట్ర ప్రభుత్వంచేత ఒప్పించారు.

## కాలికట్, తిరువనంతపురం మేయర్లుగా మార్క్సిస్టు కమ్యూనిస్టులు ఎన్నిక

కాలికట్, నవంబరు 7

కాలికట్ కార్పొరేషను ప్రత్యేక సమావేశం ఈ రోజు ఇక్కడ జరిగింది. ఈ సమావేశంలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పి. కుట్టి కృష్ణన్‌నాయర్ మేయరుగా ఎన్నికయ్యారు.

నాయర్‌కు 24 ఓట్లు, ఇతనిమీద పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థి వి. యస్. నారాయణస్వామికి 19 ఓట్లు వచ్చాయి.

ముస్లింలీగు అభ్యర్థి పి. యమ్. అబుబక్కర్ తన మీద పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థి పి. వెలయుద్దాన్‌ను ఓడించి డిప్యూటీ మేయరుగా ఎన్నికయ్యారు.

### తిరువనంతపురం

తిరువనంతపురం మునిసిపల్ కార్పొరేషన్ మేయరుగా మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు కె. పి. కోసల రామదాస్ ఎన్నికయ్యారు.

దానుకు 26 ఓట్లు, ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థి జి. క్రిష్ణన్ నాయర్‌కు 17 ఓట్లు వచ్చాయి.

## భద్రతా సంఘానికి ఎన్నిక పట్ల భారత్ ఆశాభావం

న్యూఢిల్లీ, నవంబరు 7

త్వరలో జరగనున్న భద్రతా సంఘ ఎన్నికలలో భారతదేశం గెలిచే అవకాశం వున్నదని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఈ రోజు లోక్‌సభలో లిఖిత పూర్వక సమాధాన మిచ్చారు.

అయితే భారత్ అభ్యర్థిత్వాన్ని యే యే ప్రభుత్వాలు బలపరుస్తాయో వెల్లడించడానికి వీల్లేదన్నారు.

## అహోబిలం చెరువు మరమ్మత్తుకు విజ్ఞప్తి

జేతంచెర్ల, అక్టోబరు 31

కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ గ్రామంలో తాలూకా అభ్యుదయ సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. బహిరంగసభలో శ్రీ అళ్వనీకుమార్ దత్తు కేంద్రప్రభుత్వము ఇప్పుడైన విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీకి స్థావరము నిర్ణయించి శ్రీ అమృతరావు ప్రాణమును కాపాడవలసినదిగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

బడజనుపై పట్టాలివ్వవలెనని, కె.సి కెనాలు ద్వారా తగాలూరాలో విస్తారముగా పెరిగిన వరిసాగుసరిపడినట్లుసీరుపరవడానేయుటకై స్లూయిస్‌లను పెంచవలెనని మురుగు కాలవల నేర్పాటుచేయుటకును, అభివృద్ధికై పాకేజీ స్కీముల నమలుపరుచవలసినదిగాను, ప్రభుత్వమును కోరుచు తీర్మానించినారు.

అహోబిలం వద్ద శిలావస్తులో నున్న చెరువును మైనర్‌ఇరిగేషన్ పథకముద్వారా మరమ్మత్తు జేయవలసినదిగా ప్రభుత్వమును కోరారు. తదితర తీర్మానములను కూడ ఆమోదించారు.

## రాజమండ్రి గరల్స్ బేసిక్ స్కూలు హాస్టల్ భవనేశ్వరం మార్పు

రాజమండ్రి, నవంబరు 7

రాజమండ్రి గరల్స్ బేసిక్‌స్కూలు హాస్టలును భవనేశ్వరానికి మారుస్తూ, హాస్టలులోని విద్యార్థినులను భవనేశ్వరం వెళ్ళవలసిందిగా స్కూలు హెడ్‌మిస్ట్రెస్, సూపరింటెండెంటు ఆదేశించిన ఫలితంగా రాజమండ్రిలోని హాస్టలు మూసివేయబడింది.

విద్యార్థినుల పరిస్థితి అయోమయంగా తయారైనది. అందువల్ల గత్యంతరంలేక సీనియర్, జూనియర్ తరగతులకు చెందిన 186 మంది విద్యార్థినులు అక్టోబరు 29 న ఉదయం సామాను సర్దుకొని తమ స్వగ్రామాలకు పోయినట్లు తెలిసింది.

ప్రస్తుతం బేసిక్ స్కూలువున్న స్థలంలో రెండవ రైలు బ్రిడ్జి పోయే పరిణామంగా పై హాస్టలును కాళీచేయ రావలసిన పరిస్థితిలో ఈ మార్పు జరిగింది. ఇలాటి మార్పు సంభవిస్తుందని తెలియకుండా, దానిపై భవనేశ్వరంలో హాస్టలు నిమిత్తం మారుమూల ఒక ఇంటిని అధికారులు కొనడం జరిగినపుడే విద్యార్థినులు, రాజమండ్రివాసులు తమ అసమ్మతిని వెలిబుచ్చారు. అయినా అధికారులు లెక్కచేయలేదు. భవనేశ్వరం యింటిని గురించి వున్న కొన్ని పుకారుల వల్ల విద్యార్థినులు భయపడుతున్నారు.

విద్యార్థులులేని ఫలితంగా స్కూలుమూత పడినట్లే నని భావిస్తున్నారు.

అధికారులు అనవసరంగా విద్యార్థినుల మీద బలవంతంగా విషయాలను రుద్దడం కన్న వెంటనే రాజమండ్రిలో ఏదో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని హాస్టల్ని నడిపే ప్రయత్నం చేయడం నిజ్జతతో కూడుకున్న పని అవుతుందని పెద్దలు అభిప్రాయ పడుతున్నారు. (వి. వి.)

## 'విశాలాంధ్ర'పై హుజూర్ నగర్ హెడ్ మాస్టర్ కక్ష

హుజూర్‌నగర్, నవంబరు 5

హుజూర్‌నగర్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులైన శ్రీ రాంమోహన్‌రావు విశాలాంధ్ర పత్రిక పాఠశాలకు రాకుండా చేయుటకు కొన్నాళ్లుగా విశ్వప్రయత్నంచేస్తున్నారు.

గత 12 మాసాలుగా విద్యార్థి యూనియన్ కమిటీవారు మిగతా పత్రికలతోపాటు విశాలాంధ్ర పత్రికనుకూడా తెప్పించుకొనివచ్చారు. శ్రీ రాంమోహన్‌రావు ఈస్కూలుకు వచ్చిన తరువాతకూడ కొన్ని నెలలపాటు విశాలాంధ్ర చేరవలను విద్యార్థులు తెప్పించుకొంటున్నారు. కాని గత 20 రోజులుగా అనేక కుంటి సాకులుచెప్పుకూ ఈపత్రికను మాన్పించారు. అసలీ పత్రిక తెప్పించుకోవచ్చునో లేదో తెలియచేయవలసిందిగా తాము డి. పి. ఐ. కి వ్రాసినట్లు, ఆ సంగతి తెలిస్తే కాని దీన్ని తెప్పించటం జరగదని అంటున్నారు. 2 మాసముల క్రితమే ఒక పర్యాయం పత్రికను ఆపుటకు ప్రయత్నించగా విద్యార్థి యూనియనువారు తమకు మిగతా పేపర్లతోపాటు విశాలాంధ్రకూడా కావాలని తీర్మానం చేశారు. మొదట కొన్ని రోజుల వరకు విశాలాంధ్ర రాకుండా ఆపుచేస్తే రెండవ తీర్మానంతో విద్యార్థులు పట్టుపట్టేవరకు తిరిగి తెప్పించారు. మళ్ళీ గత 20 రోజులుగా విద్యార్థులు కోరుతున్నా, అది విద్యార్థులు చదవటానికి వీలులేదనీ, అది ప్రభుత్వ వ్యతిరేక పత్రిక కనుక పైనుండి వివరణ వస్తేనేకాని తెప్పించను అనీ దాట వేస్తున్నారు.

విశాలాంధ్ర పత్రిక అభ్యుదయభావాలతోవున్న హెడ్మాస్టరు ఉద్దేశ్య పూర్వకంగా విశాలాంధ్ర నుండి విద్యార్థులను దూరంగా ఉంచుటకు ప్రయత్నిస్తున్నారు. వీరి ఈ చర్యను విద్యార్థులు గర్హించు చున్నారు.

## భారత్-సోవియట్ నౌకా వ్యాపారం

### జనవరిలో రష్యా ప్రతినిధివర్గం రాక

బొంబాయి, నవంబరు 7

భారత సోవియట్ నౌకా వ్యాపారం గురించి పర్యవేక్షించేందుకు జనవరి నెలలో సోవియట్ నౌకా ప్రతినిధివర్గం భారతదేశం రానున్నది.

భారత నౌకా వ్యాపార సంస్థ రవాణా సంయుక్త మేనేజరు ఈ విషయం తెలియజేశారు.

## వినుకొండ తాలూకాలో ఎరువుల కొరత

వినుకొండ, అక్టోబరు 3

గుంటూరు జిల్లా వినుకొండ తాలూకాలో ప్రస్తుతం రైతులకు మాగాణికిగాని, పొగాకు తోటలకుగాని, ఎరువులు దొరుకుట లేదు. బ్లాక్‌లో ఎక్కువ దరపెట్టి కొనవలసి వచ్చుచున్నది. సొసైటీలకు యిచ్చిన కోటాచాలదు. యిచ్చిన దానినైనా సొసైటీల అధ్యక్షులు రైతులకు ఇవ్వకుండా దొంగదారుల ఆస్థాంతరములో అమ్ముకొనుచున్నారు. అట్టి క్రిములను దండిపండులు దిమాన్ స్ట్రేటరు వద్ద ఒకటే లేనందున రైతులు చాల బాధపడుచున్నారు. వెంటనే ఎక్కువ నష్టం చేయవలసిన రైతులుకొరుచున్నారు. (వి. వి.)

## 'విశాలాంధ్ర' హెడ్ ఆఫీసు మార్పు

బొంబాయి, నవంబరు 7

విశాలాంధ్ర పత్రిక అభ్యుదయ భావాలతోవున్న హెడ్మాస్టరు ఉద్దేశ్య పూర్వకంగా విశాలాంధ్ర నుండి విద్యార్థులను దూరంగా ఉంచుటకు ప్రయత్నిస్తున్నారు. వీరి ఈ చర్యను విద్యార్థులు గర్హించు చున్నారు.

• గోడలకు, ఇటుక-పనికి, కాంక్రీట్ మరియు ఎస్‌బెస్టస్ ఉపరితలములకు నిత్యమైనది.
• కడుగదగినది-అధికంగా బట్టు తక్కువ
• సుందరమైన మాట్ ముగింపు
• బ్రష్‌చేత లేక రోలర్‌చేత పూయవచ్చును.

ఎక్కడ రంగు కావలెనో అక్కడ

ఏషియన్ పెయింట్స్

LPE Aiyars. A. 34 TL


## చైనా నాయకుల విచ్ఛిన్న చర్యలు

### సోవియట్ పత్రికల విమర్శ

మాస్కో, నవంబరు 7

సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘటనకు, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని విచ్ఛిన్న పరిచే చర్యలు చేస్తున్నదని చైనా నాయకత్వాన్ని విమర్శిస్తూ, అక్టోబరు విప్లవ దినోత్సవం సందర్భంగా సోవియట్ పత్రికలు రాశాయి.

సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా యిలా రాసింది: "చైనాలో జరుగుతున్న పరిణామాల్ని ప్రపంచ కమ్యూనిస్టు, విప్లవ కార్మిక పార్టీలన్నీ గర్హిస్తున్నవి. చైనా నాయకులు సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘటనను, క్రుంగదీసే పంథా స్వీకరించారని, విదేశాల్లోని కమ్యూనిస్టు పార్టీల పత్రికలన్నీ ముక్తకంఠంతో విమర్శిస్తున్నవి. సోవియట్ వ్యతిరేక పంథాను, సోషలిజాన్ని అపఖ్యాతిపాలు చేసే విధానాన్ని వారు అనుసరిస్తున్నారనీ, వారు మార్క్సిజం, లెనినిజంల మూలసూత్రాలకే వక్రభాష్యం చెబుతున్నారని ఆ పత్రికలన్నీ అభిప్రాయ పడుతున్నవి.

"వారు జాతీయవాద విధానాన్ని, అగ్రరాజ్య అహంభావ వైఖరినీ స్వీకరించారు. కమ్యూనిజంను అప్రతిష్ఠ పాలుజేస్తూ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారు. ప్రపంచ ప్రజల దృష్టిలో సోషలిస్టు లక్ష్యాన్ని కించపరుస్తున్నారు.

"ఈ పరిస్థితిని సామ్రాజ్యవాదులు తమ స్వార్థంకోసం వినియోగించుకుంటున్నారు." అని ఆ పత్రిక రాసింది. ప్రపంచ కమ్యూనిస్టు దేశాలు వియత్నాంపట్ల జరపాల్సిన సంఘీభావ కృషికి చైనానాయకులు విఘాతం కల్గిస్తున్నారని విమర్శించింది.

### ప్రావ్దా విమర్శ

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని చీల్చే ఒక ప్రత్యేక విధానాన్ని చైనా నాయకత్వం యీ నాడు అనుసరిస్తున్నది. ఇలాంటి స్థితిలో ఉద్యమ సమైక్యతను, పటిష్ఠతను కాపాడేందుకు గట్టి కృషి అవసరం అని ప్రావ్దా రాసింది.

చైనా నాయకులు శ్రామికవర్గ అంతర్జాతీయతా సూత్రాల్ని ఉల్లంఘిస్తున్నారని ఆ పత్రిక రాసింది.

### సోవియట్ స్కాయారూస్సా

చైనా నాయకుల చర్యలు సోషలిస్టుదేశాల ప్రగతికి ప్రతిబంధక మవుతున్నవి. అని సోవియట్ స్కాయారూస్సా అనే మరో పత్రిక రాసింది.

## కాశ్మీర్‌పై జకార్తా వైఖరి

### పాకిస్తాన్‌లో ఇండొనీషియా రాయబారి చేసిన ప్రకటనపై లోక్ సభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, నవంబరు 7

ఇండొనీషియా ప్రభుత్వంలో ఇటీవల మార్పులు వచ్చినప్పటికీ కాశ్మీర్‌పై ఇండొనీషియా వైఖరిలో ఎలాంటి మార్పులేదని ఇటీవల పాకిస్తాన్‌లోని ఇండొనీషియా కొత్త రాయబారి ప్రకటించినట్లు చెప్పబడుతున్న ప్రకటన పూర్తి పాఠంకై ప్రభుత్వం వేచివున్నదని విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ పి. ఆర్. చక్రవర్తి, ఇంకా అనేక మంది అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్త